


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు 12




## అమరాపురంలో విద్యుత్ ఏఈ సిద్ధేశ్

# చేతివాటం..

**ట్రాన్స్ ఫార్మర్లను ఇప్పిస్తామని చెప్పి రైతుల వద్ద లక్షల్లో వసూలు.**

- అధికారులకు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పే స్వామి హెచ్చరించినప్పటికీ అధికారుల తీరు మాత్రం మారట్లేదు.
- విద్యుత్ అధికారి సిద్దేశ్ పై గుండుమలకు రైతుల ఫిర్యాదు.
- బాధిత రైతులకు త్వరలోనే ట్రాన్స్ ఫార్మర్లను అందజేసి ఆదుకుంటాం.
- శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని రైతుల ప్రధాన జీవనోపాధి వ్యవసాయం, పొలాలలో బోర్లు వేయించుకోవడానికి రైతులు అప్పులు చేసే దుస్థితి. అ ప్పులు చేసి పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్న రైతులే ఈ నియోజకవర్గంలో అధికం.. ఇటు వంటి పరిస్థితుల్లో రైతులు ఉండగా పలువురు విద్యుత్ అధికారులు మాత్రం ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోవడం లేదు ఏమో తెలియదు కానీ రైతుల వద్ద అక్రమంగా ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తు, రైతుల జీవితాలతో ఆడుకుంటున్న అధికారులు మరెందరో. స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు పలుమార్లు అధికారులను హెచ్చరించి నప్పటికీ అధికారుల తీరు మాత్రం మారడం లేదు. తాజాగా నియోజకవర్గంలోని అమరాపురం మండలానికి చెందిన పలువురు వ్యవసాయ రైతుల దగ్గర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఇస్తానని చెప్పి ప్రభుత్వానికి రైతులు చెల్లించాల్సిన డీడీలమొత్తం కాకుండా అదనంగా రైతుల వద్ద అమరాపురం ఏఈ సిద్దేశ్ లక్షల్లో వసూలు చేశారని బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. రైతులు తెలిపిన వివరాల మేరకు బాధితులు ఈరన్న ఒక లక్ష 20 వేలు, చంద్రప్ప 60, వేలు , నరసింహామూర్తి 55వేలు , గజేంద్ర 60వేలు, కొట్టి ఈరన్న 90వేలు కరియప్ప 70 వేలు ఏఈ సిద్దేశ్ కు చెల్లించామని రైతులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వద్ద వాపోయారు. స్థానిక పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనం వద్ద సోమవారం బాధిత రైతులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని కలిసి వివరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తమ జీవనో పాధి అయిన పశువులను అమ్మి ఇల్లు లేకున్నా గుడిసెలో జీవనం సాగిస్తూ అప్పులు చేసి విద్యుత్ అధికారి సిద్దేష్ కు లక్షల్లో నగదు ఇచ్చామన్నారు.

అనంతరం ఈ విషయంపై స్పందించిన గుండు మల తిప్పేస్వామి విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడాతానన్నారు. బాధిత రైతులకు అండగా నిలబడతానని, విద్యుత్ అధికారి సిద్దేష్ పై ఉన్నతాధికారులతో మాట్లాడి అతనిపై కఠినమైన చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నిస్తా నని ఆయన. బాధిత రైతులకు భరోసా కల్పించారు.

03



### విద్యార్థులు క్రమశిక్షణతో

## ఉన్నత చదువులు చదవాలి

### ఎల్ఆర్జి పాఠశాల విద్యార్థులను అభినందించిన మేయర్ వసీం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యు త్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అనంతపురం నగర మేయర్ వసీం విద్యార్థులకు సూచించారు . సోమవారం మండల పరిధిలోని ప్రసన్నయపల్లి పంచాయతీలో ఉన్న ఎల్ఆర్జి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ బొంతు ప్రసాద్ ఆధ్వర్యంలో పది పరీక్షల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులకు మేయర్ వసీం చేతులమీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఎల్ఆర్జి పాఠశాల పూర్వ విద్యార్థిగా ఎంతో సంతోషంగా ఉన్నదని ఎల్ఆర్జి పాఠశాల యాజమాన్యం విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించి ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున

మిగతా 2లో



### ప్రజా ఫిర్యాదుల

## పరిష్కారంలో జాప్యం చేయకండి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 78 అర్జీలు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 78 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. నడవలేని స్థితిలో వచ్చిన వికలాంగులు, వృద్ధుల పిటీషన్లను కాన్ఫరెన్స్ హాలు బయటికి వచ్చి

మిగతా 2లో



### రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా

## ఎమ్మెల్యే బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రదానం

**పురంలో టిడిపి నాయకులు సంబరాలు**

న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు.

08

### మొదటి సమావేశంలోనే..

## అడిగినా ఇంతవరకు అతిగతీలేదు



### మున్సిపల్ అధికారులపై కౌన్సిలర్లు అసహనం

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** 2021 మార్చి 18 వ తేదీన కొత్త కౌన్సిలర్లు గా కొలువుదీరిన సమయంలోనే వార్డుల వారిగా పరిశీలన జరిపి విద్యుత్ స్థంబాలు లేని చోట కొత్త విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరాము. నాలుగేళ్లు పూర్తి అయింది. విద్యుత్ స్థంబాల ఏర్పాటులో మాత్రం అతీగతీ లేదని . కౌన్సిల్ సభ్యులంటే అధికారులు నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారని 12వ వార్డు కౌన్సిలర్ బండి అజయ్ అసహనం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో చైర్ పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన సోమవారం మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. తొలుత పహల్గాం ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన 28 మంది ఆత్మలకు శాంతికలగాలని నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం 25 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. జీరో అవర్ లో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పలు అంశాలపై అధికారులను ప్రశ్నించారు. చిన్నపాటి వర్షం కురిసినా లక్ష్మీ బజార్, కొలిమివీధి, రామస్వామి వీధి తదితర లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై, ప్రజలు నానా అవస్థలు పడుతున్న విషయం అందరికీ తెలిసినా, డ్రైనేజీలో పూడిక తీయడం లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, గట్టిగా అడిగితే వర్కర్లు లేరని చెబుతున్నారని 23వ వార్డు కౌన్సిలర్ పద్మజ అన్నారు. ఆపరి శుభ్రం నెలకొనడం వల్ల దోమలు ప్రబలి పట్టణ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్కర్ల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి

మిగతా 03

## వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిన గ్రంథాలయ అధికారి శిరీష



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయంలో సరస్వతి చిత్ర పటానికి పూలమాల వేసి వేసవి శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులచే పుస్తకములు చదివించడం , స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కథలు చెప్పించడం డ్రాయింగ్, చెస్, ఆటలు మొదలగునవి నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రంథాలయ అధికారి శిరీష మాట్లాడుతూ. ఈ కార్యక్రమాలు ప్రతిరోజు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తామని ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్కేయూ లైబ్రరీకి డీఎస్సీ స్టడీ మెటీరియల్ అందజేత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించబోయే మెగా టీచర్స్ ఉద్యోగాల పరీక్షల కు సంబందించి యస్ కె యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయంకు విలువైన పుస్తకాలను వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు సమర్పించారు. దాదాపు 16,000 రూపాయలు విలువచేసే పుస్తకాలను వర్సిటీ వీసీ ఆచార్య అనిత, రెక్టార్ ఆచార్య వెంకటనాయుడు, రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ బాబు, లైబ్రరీ ప్రొఫెసర్ రవీంద్ర, లైబ్రరీ అధికారులు రామ సుబ్బయ్య, గౌడ్ తదితరులు సమక్షంలో సోమవారం వీసీ ఛాంబర్లో ఆచార్య సుధాకర్ బాబు కాంపిటీటివ్ సెల్ కు సమర్పించారు. వీసీ ఇతర అధికారులు ఆచార్య సుధాకర్ బాబు దాతృత్వాన్ని అభినందించారు.

## వైయస్సార్సీపి జిల్లా యూత్ సెక్రటరీగా అరవకూరు దేవా...



కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం వైస్ ఎంపీపీ అరవకూరు దేవాంజి వైయస్సార్సీపి జిల్లా యువజన విభాగం సెక్రెటరీగా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించినట్లు వైస్ ఎంపీపీ దేవా విలేకరులకు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ జిల్లా యువజన విభాగం సెక్రెటరీగా నన్ను ఎన్నిక చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి, వైయస్సార్సీపి రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డికి, వైయస్సార్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జేఎన్టీయూఏ బిటెక్ ఫలితాలు విడుదల



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో ఏప్రిల్ -2025 నెలలో నిర్వహించిన బీ.టెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20) రెగ్యులర్ ఫలితాలను సోమవారం విడుదల చేశామని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి తెలిపారు. విద్యార్థులు వారి పరీక్షా పలితాల కోసం కళాశాల అకాడిమిక్ సెక్షన్ ను సంప్రదించాలని ప్రినిపాల్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, డిప్యూటి కంట్రోలర్స్ అఫ్ ఎక్సామినేషన్స్ ఆచార్య కే. మాధవి, డాక్టర్ డి. లలిత కుమారి, హెచ్ ఓ డి లు డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి, ఆచార్య టి. నారాయణ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ కుమార్, డాక్టర్ కళ్యాణి రాధ, డాక్టర్ జి. మమత, డాక్టర్ అజిత, డాక్టర్ జరీన పాల్గొన్నారు.

# కరువు నేల కల్పతరువు - ఆర్డిటి

### ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆపద్బాంధవుడు మాదిరిగా ఆర్డిటి నిలిచిందని ఒక్క అనంతపురం జిల్లాకు మాత్రమే కాకుండా రాయలసీమ మొత్తం మరియు ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో పక్క రాష్ట్రమైన తెలంగాణాలో పలు జిల్లాలలో ఆర్డిటి నిరంతరాయమైన, నిస్వార్థమైన తన సేవలను అందిస్తోందని ఒక ప్రకటనలో బి హెచ్ రాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడో స్పెయిన్ దేశం నుంచి మన దేశానికి వచ్చి మహారాష్ట్రలో తన సేవలను ప్రారంభించిన ఫాదర్ ఫెర్రర్ ను దివంగత ప్రజా నేత నీలం సంజీవరెడ్డి ఆయన ఆహ్వానం మేరకు మహారాష్ట్ర నుంచి కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు వచ్చి ఇక్కడి పరిస్థితులను చూసి చలించిపోయిన ఫాదర్ ఫెర్రర్ తాను చేయదలుచుకున్న నిస్వార్థ సేవలకు ఈ ప్రాంతం సరైనదని ఆలోచించి ఇక్కడి నుండే తన నిస్వార్థ సేవలను ప్రారంభించి ఎంతోమందికి ఆదర్శప్రాయుడిగా నిలిచి ఈ దేశం కాకపోయినప్పటికీ ఇక్కడే తన స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఇక్కడ బిడ్డగా బతికి ఎంతోమందిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన సంస్థగా ఆర్డిటిని ప్రపంచంలో ఒక ప్రత్యేకతను తెచ్చి నిస్వార్థ సంస్థగా ఎదిగిన ఆర్డిటి నేడు నిధుల కొరతతో తన సేవలను అందించలేకపోవడానికి ఆటంకం ఏర్పడడం బాధాకర విషయం అని తెలిపారు. పేదల ప్రభుత్వమని పేదలకు ఎంతో మేలు మంచి చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం నేడు ఆ పేదలకు మంచి కాదు కదా చెడు చేయడానికి నడుం బిగించిందని ఒక ఉదాహరణగా చెప్పడానికి ఆర్టిటి సేవలను నిలిపివేసేలా ఆ సంస్థకు నిధులు రాకుండా అడ్డుకట్ట వేస్తున్న ఎఫ్.సి.ఆర్.ఏ ను నిలుపుదల చేయడాన్ని గమనించవచ్చు. 1969 నుంచి నిరంతర సేవలను అందిస్తున్న ఆర్థిటి సంస్థను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి. ఆర్.ఏ) ను ఉపయోగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తన ఉద్దేశాన్ని తెలియజేస్తున్నది. ఏ పల్లెకు వెళ్లిన, ఏ వాడకు వెళ్లిన, ఏ తండాకు వెళ్లిన ఆర్డిటి ఇల్లులు, ఆర్డిటి సేవా సంస్థలు ఇకపై కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎంతోమంది విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, మహిళలు, దళిత గిరిజనులు ఆర్టిటీ ద్వారా ఉన్నతమైన స్థితికి వెళ్లారని ఇకపై ఆర్టిటి ద్వారా సేవలు దూరం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. నిస్వార్థమైన సేవలు అందిస్తున్న ఆర్టిటిపై కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా కత్తి కట్టడం బాధాకరమైన విషయమని తెలిపారు. అర్డిటికీ జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడానికి కరువు బిడ్డలంతా. తోడవాలని, జిల్లాలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, మేధావులు, అభ్యుదయవాదులు తమ పట్టింపులు అన్ని పక్కన పెట్టి కరువు జిల్లా కల్పతరువు అయిన ఆర్డిటి కోసం పోరాటం చేయాలని, ఆర్డిటి కోసం కాకపోయినా కరువు పీడిత ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని కరువు పీడత ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ఆర్జిటి సంస్థకు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడ్ ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) సమస్యను పరిష్కరించడానికి తన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## డ్రామా కళాకారుడు హనుమంతుకు ఘన సన్మానం



నార్పల, మేజర్ న్యూస్ : నార్పల మండలం గడ్డంనాగేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ డ్రామా కళాకారుడు హనుమంతుకు కళాకారులు ఘనంగా సన్మానించారు. హనుమంతును శాలువా కప్పి మెమెంటో అందించి అభినం దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఏమ్మార్పీయస్ రాయలసీమ అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు, కళావేదిక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మధ్యాహ్నం రాము, సీనియర్ కళాకారుడు సాకే శ్రీరాములు, గంగయ్య, బాలన్న, నాగభూషణం, లడ్డు మస్తాన్, తుంపెర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిరోధించాలి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : గ్రామాలలో బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు అరికట్టి నిరోధించాల్సిన అవసరం ఉందనే వెలుగు ఏపీఓ ఖలీల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి సూచించారు మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం బాల్య వివాహాలు ఫోక్స చట్టం కిషోరా వికాసం కార్యక్రమాలపై మహిళా సంఘాల ప్రతినిధులు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ చిన్న వయసులోనే బాలికలను పెళ్లి చేయడం వల్ల వచ్చే నష్టాలు అనర్థాలపై వివరించగా సమాజంలో మహిళల హక్కులు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు దృష్టి పెట్టాలని చెప్పారు అనంతరం తల్లిదండ్రులు లేని పిల్లలకు వాల్సల్య పథకం కింద నెలకు 4 వేలు ఆర్థిక సాయం అందించబడుతుందని ఏపీఎం ఖలీల్ తెలిపారు ఈ సందర్భంగా బాలల హక్కుల బాల్య వివాహాలు ఫోక్స చట్టం తదితర వాటిపై గోడపత్రికలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిసిలు ప్రవీణ శంకర సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకండి

▸▸ మొదటి పేజీ తరువాయి



వారి నుండీ స్వీకరించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా లు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు మంచి విజయాలు సాధిస్తున్నారని పాఠశాలలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నారని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం విద్యార్థులకు కలుగుతుందని అన్నారు . విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభినందనలు తెలియజేశారు . అనంతరం పాఠశాలలో సుమియా భాను 591, అఖిల 584, నవిత 582, లాస్య 579, సృజన్ 570 మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీపీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: బుక్కరాయసముద్రం గ్రామపం చాయతీలోని రజక కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీపీ దాసరి సునీత సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వస్తున్న సంపూర్ణ పోషణను పిల్లలకు గర్భవతులకు బాలింతలకు మెనూ ప్రకారం అందేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాజరు పట్టికను వంటగదిని పరిశీలించారు. పిల్లలతో కాసేపు ముచ్చటించి వారితో బొమ్మలు చూపిస్తూ వాటి పేర్లను అడిగి తెలుసుకున్నారు.

## తురకవాండ్ల పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గౌడనహల్లి పంచాయితీ తురకవాండ్లపల్లి గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం డివిజన్ ఇంచార్జ్ రమేష్ ఆదేశాల మేరకు సోమవారం ప్రకృతి వ్యవసాయం పై యూనిట్ ఇంచార్జ్ సుజాతమ్మ, సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కె.ఏ పి ద్వారా ఏటీఎం, డాట్ ప్రూఫ్ మోడల్, పిఎండిఎస్ మోడల్ లో రైతులు 365రోజులు పచ్చదనం ఉండేలా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి రైతులు సాధించవచ్చునన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి పంటలను పండించడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని అదేవిధంగా ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించవచ్చునని ప్రకృతి వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. అదేవిధంగా మహిళలు తమ ఇంటి వద్ద పెరటి తోటలు, కిచెన్ గార్డెన్ లు, ఏటీఎం మోడల్, సూర్య మండలాలను చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ అధికారులు, సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సమావేశంలోనే.. అడిగినా ఇంతవరకు అతిగతీలేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

తీసుకెళ్లి వర్కర్ల పోస్టులను భర్తీ చేసి, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. ఈరోజు నుండే పట్టణంలో ఫాగింగ్ చేస్తామని గత సమావేశంలో అధికారులు చెప్పినా, నేటి వరకు అమలు కాలేదని 29వ వార్డు కౌన్సిలర్ పొరాళు గోవిందరాజులు ప్రశ్నించారు. మూడు ఫాగింగ్ యంత్రాలు ఉన్నాయని చెబుతున్నారే కాని, ఫాగింగ్ మాత్రం ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రస్ఫుటం చేస్తోందని ఆరోపించారు. 29వ వార్డులో కొంతమంది నకిలీ పట్టాలతో గంగమ్మబావి ఆక్రమణకు పాల్పడ్డారని క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆ వార్డు కౌన్సిలర్ కోరారు. అలాగే పట్టణంలో సులభ్ కాంప్లెక్సులు లేకపోవడంతో ప్రజలు ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, స్వచ్ఛాంధ్ర నిధులతో సులభ్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలని కౌన్సిల్ సభ్యులు కోరగా మొత్తం మూడు సులభ్ కాంప్లెక్సులు మంజూరైనట్లు కమీషనర్ తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. పట్టణంలో 1008 టిడ్కో ఇళ్లు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, విద్యుత్ కనెక్షన్ తో పాటు చిన్నచిన్న పనులు పూర్తి కాగానే లబ్దిదారులకు అప్పగిస్తామని సభ్యులు ఆడిగిన ప్రశ్నలకు కమీషనర్ సమాధానం చెప్పారు. స్థలం ఉండి ఇళ్ల నిర్మాణం చేపట్టడం కోసం 346 మంది లబ్దిదారులు ధరఖాస్తులు చేసుకోగా, వాటిని ఉన్నతాధికారులకు నివేదించామని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.50 లక్షలు ఇస్తుందని కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నకు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ చేర్మెన్ శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈలు నరసింహులు, ప్రతాప్, శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర యాదవ్ , ఇతర శాఖల అధికారులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి చిరునామా

## గ్రంథాలయ అధికారి వన్నూరు స్వామి



కనేకల్లు, మేజర్ న్యూస్ : గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంచుకోవడానికి చిరు నామా అని గ్రంథాలయ అధికారి వన్నూరు స్వామి తెలిపారు. కనేకల్ శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో నందు ఏప్రిల్ 28 నుండి జూన్ 6 తేదీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని గ్రంథాలయ అధికారి తెలిపారు. అందులో భాగంగానే సోమవారం వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. సరస్వతి దేవి ఫోటోకు పూలమాలవేసి పూజ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు పుస్తకంపై బాల దశ నుంచే మక్కువ పెంచుకుని పుస్తకాలు చదివించడం రిసోర్స్ పర్సన్ నవీన్ చే స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కథలు చెప్పించడం కథల పుస్తకాలు చదివించడం వారిలోని సృజనాత్మక పెంపొందించేలా డ్రాయింగ్, చెస్, ఆటలు మొదలగునవి నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ అధికారి వన్నూరు స్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు ప్రతిరోజు కనేకల్లు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తామని ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ గ్రంథాలయ అధికారి వై ప్రతాపరెడ్డి తెలిపారు. సోమవారం ఉరవకొండ శాఖ గ్రంథాలయంలో తొలి రోజు వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయ శాఖ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 28వ తేదీ నుంచి 2025 మే ఆరవ తేదీ వరకు విద్యార్థిని విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే పుస్తకాలు చదవడం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్ నవీన్ బడి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్, కథలు చెప్పడం, చదివించడం, వారిలో సృజనాత్మకత పెంపొందించేలా డ్రాయింగ్, చెస్ మొదలగు ఆటల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఉరవకొండ శాఖ గ్రంథాలయంలో ప్రతిరోజు పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వేసవి శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. శిక్షణ శిబిరానికి 28 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు.

## వైసిపి యూత్ అధ్యక్షుడి పెళ్లికి జిల్లా అధ్యక్షుడు అనంత కి ఆహ్వానం



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గురుస్వామి గౌడ్ కుమారుడు యువత అధ్యక్షుడు తేజ వివాహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి గృహం నందు ఆహ్వానం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న మండల ఉపాధ్యక్షులు వేమన్న మల్లికార్జున గౌడ్, లోకేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు తేజ రచ్చ మర్రి నాగరాజు, మారంపల్లి తిమ్మప్ప వెళ్లి ఆయన్ని మర్యాదపూర్వకంగా పెళ్లికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల స్థితిగతుల గురించి కాసేపు చేర్చించారు.

## అమరాపురంలో విద్యుత్ ఏఈ సిద్ధేశ్ చేతివాటం

▸▸ మొదటి పేజీ తరువాయి

నష్టపోయిన రైతులందరికీ త్వరలోనే ట్రాన్స్ ఫార్మర్ ల ను అందచేస్తామని ఆయన రైతులకు భరోసా కల్పించారు. వ్యవసాయ రైతులు కూడా అధికారులకు నగదును ఇవ్వడం నేరమన్నారు. నియోజకవర్గం రైతులు సమస్యలు ఉన్నట్లయితే స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు అదేవిధంగా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన రైతులకు సూచించారు.
:

# బాల్యవివాహాలను నివారిద్దాం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకట్టు వేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి ఆరోగ్య విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిర్దేశిత వయసులోపు వివాహాలు జరగకుండా నియంత్రించాలని, దీంతో యుక్త వయసులో గర్భ ధారణ అరికట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. నిర్దేశిత వయసు 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు మాత్రమే పెళ్లిళ్లు చేయాలని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ రాకుండా తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల పట్ల గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన సర్వే చేయాలని, కిల్కారి మొబైల్ హెల్త్ ఎడ్యుకేషన్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గర్భవతులు తమ మొబైల్ లో కిల్కారి నంబరు నమోదు చేసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్ర దాడిని నిరసిస్తూ గుంతకల్లు న్యాయవాదుల ర్యాలీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ గుంతకల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి పట్టణం నందు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కసాపురం రోడ్డు గుండా, మార్కెట్ రోడ్ లో ఎన్టీఆర్ సర్కిల్ మెయిన్ రోడ్డు పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి గాంధీ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జాతీయ జెండాలు పట్టుకొని, ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. కేంద్రం గట్టి చర్య తీసుకొని ఉగ్రవాదాన్ని అణిచివేయాలని ఈ సందర్భంగా న్యాయవాదులు తెలిపారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు హునుస్ అహ్మద్, గోపాల్ కృష్ణ, శివరావు, సురేష్ కుమార్, ఏజిపి హేమాద్రి, సీనియర్ న్యాయవాదులు, రజబ్ వలి, నాగ శేషు, లక్ష్మీనారాయణ, పత్తికొండ నాగరాజు, చంద్రశేఖర్, తిమ్మప్ప, జిపి తిమ్మారెడ్డి, ధనుంజయ, రమేష్, సురేష్, రవీంద్ర కుమార్, ఈదురు వలి మస్తాన్వలి, రాజశేఖర్, విద్యాసాగర్, ఆరిఫ్, శ్యామల, తాజుద్దీన్, పటాన్, తదితరులు న్యాయవాదులు గాంధీ చౌక్ నందు సమావేశమై ఉగ్రవాదుల దాడిని ముక్తకంఠంతో ఖండించారు.

## అపూర్వ సమ్మేళనంలో...

# అలనాటి జ్ఞాపకాలు

## 20 ఏళ్ల తర్వాత పూర్వవిద్యార్థుల కలయిక



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీవినయశ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 2005-06లో పదవ తరగిత చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో చిననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయ పలకరింపులతో, సరదాలు, జోకులతో పూర్వవిద్యార్థులు ఆనంద డోలికల్లో మునిగిపోయారు. ముంబై, బెంగళూరు, రాయచూరు, వడోదర తదితర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారంతా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు జనార్ధన్, గువ్వల ఎర్రిస్వామి, తిప్పేస్వామి, గౌరీశంకర్, వీరభద్ర, కిషోర్ కుమార్, వందన, చంద్రవదన, నిర్మల, కళావతి, కృష్ణవేణి, తదితరులను సన్మానించి ఆశీస్సులు పొందారు. పాఠశాల కరస్పాండెంట్ మీనాకుమారి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంకా జనరల్ మోటార్స్ లో డిజైనర్ గా పనిచేస్తున్న కళ్యాణ్, ప్రసిద్ధ, సాఫ్ట్వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్న దేవి, శిల్ప, బండి నికిత లోకేష్ రెడ్డి, సంతోష్, రఘు, మిత్ర తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళలకు ఏబి నెగిటివ్ రక్తం అందించిన దాత

## రక్తదాత ఎర్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ బాధిత మహిళకు సోమవారం అరుదైన ఏబీ నెగిటివ్ రక్తాన్ని అందించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు దాత ఉరవకొండ కు చెందిన ఎర్రి స్వామి అనంతపురం పట్టణానికి చెందిన ఒక మహిళ క్యాన్సర్ తో బాధపడుతూ ఆరోగ్య పరీక్ష కోసం స్థానిక ప్రైవేటు వైద్యశాలకు వెళ్లారు. వైద్యులు పరీక్షించి అత్యంత అరుదైన ఏబీ నెగిటివ్ రక్తం ఎక్కించాలని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు అందుబాటులో ఉన్న రక్త నిధులకు వెళ్లి ప్రయత్నించనా అవసరమైన రక్తం దక్కలేదు. సమాచారం తెలుసుకున్న ఉరవకొండ లైన్స్ క్లబ్ సభ్యులు నూర్ జమీల్ విషయాన్ని ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులకు చేరవేశారు. స్పందించిన ఉరవకొండ పట్టణానికి చెందిన రక్తదాత ఎర్రి స్వామి హుటాహుటిన అనంతపురం రక్త నిధికి వెళ్లి ఏ బి నెగిటివ్ రక్తాన్ని అందజేశారు. బాధిత మహిళ తరపున కుటుంబ సభ్యులు రక్తదాత ఎర్రి స్వామి, ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పెళ్ళికి వచ్చి వధూవరులను ఆశీర్వదించండి - ఎమ్మెల్యే అమిలినేని



కుందుర్పి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో మే 16న జరగనున్న తమ కుమార్తె శ్రీచరిత, రాహుల్ ఆదిత్యల వివాహవేడుకకు కార్యక్రమంకు అంద రూ హాజరై నవదంపతులను ఆశీర్వ దించాలని కళ్యాణదుర్గం శాసనసభ్యు లు అమిలినేని సురేందర్ బాబు తెలిపారు. మండల కేంద్రంలో ఋషి డిగ్రీకళాశాల అవరణంలో సోమవారం టీడీపీ మండల కన్వీనర్ ధనుజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేందర్ బాబు హాజరై తమ కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నవ దంపతుల ఆశీర్వదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రఘువెంద్రబాబు, మల్లికార్జున, పెద్దనరసింహప్ప, రామ్మూర్తి నాయుడు, తాహిర్ బాషా, వైబి ఓబయ్య, రంగనాథ్, అనేకమంది టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తి కనబడుటలేదు



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హావళిగ గ్రామానికి చెందిన తలారి ఉలిగప్ప(75) కనబడుటం లేదని కుటుంబ సభ్యులు సోమవారం తెలిపారు. ఈ నెల 23వ తేదిన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, బంధువులు ఇంటికి కూడా వెళ్ళలేదని, ఫోటోలో ఉన్న వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే ఈ ఫోన్ నెంబర్ కి 9381175918 సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరారు.

## విద్యార్థులు సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రంథాలయ అధికారి రాధారాణి



కూడేరు మేజర్ న్యూస్: స్థానిక కూడేరు మండల కేంద్రంలోని గ్రంథాలయం యందుసోమవారం గ్రంథాలయ అధికారిని రాధా రాణి, ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూడేరు గ్రంథాలయంలో విద్యార్థులు సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకో వాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగానే ఇలాంటి సమ్మర్ క్యాంపులు గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సమ్మర్ క్యాంపు వలనచాలా మంది విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగకరమని తెలియజేశారు.ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ గ్రంథాలయాల పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నారని అలాగే రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కూడా రాష్ట్రంలోని గ్రంథాలయల పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నారని తెలియజేశారు.

## గ్రంథాలయంలో ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి బి. రవి కుమార్ నాయుడు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు ( సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం) సోమవారం నుండి ఘనంగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయాలను పరిచయం చేయడం ఈ విజ్ఞాన శిబిరాలు ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు జరుగును. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయంలో గల కథల పుస్తకాలు మహానుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, క్విజ్ పురాణాలు, చరిత్ర వంటి అనేక రకములైన పుస్తకంలాను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిందిగా కోరడమైనది . ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా జి ఆదినారాయణ స్వామి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, పి సత్యప్రసాద్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు,సంగటి వీరారెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు, బి వెంకటరామయ్య రిటైర్డ్ సైన్స్ అసిస్టెంట్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు వేషవి శిక్షణ తరగతుల గురించి దాని ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ వేసవి విజ్ఞాన శిబిరాలలో పాల్గొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసునితల్లిదండ్రులు తమ పిల్లల్ని గ్రంథాలయానికి వలసిందిగా కోరడమైనది.

## ఆర్డీటీ సంస్థ ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ కోసం సిఎంను కలుస్తాం

### ఎమ్మెల్యే అమిలినేని



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అనంత పేద ప్రజలను అన్ని రకాల ఆదుకున్న ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. ఆర్డిటి పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో సేవ్ ఆర్డిటి నినాదాలతో మండల కేంద్రంలో వందలాది మంది ప్రజలు నిరసన తెలియజేశారు. అందులో భాగంగా కుందుర్పికి హాజరైన కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమ్మిలినేని సురేందర్ బాబును కలిసి ఆర్డిటిని రక్షించాలంటూ ఓ వింత పత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే సురేందర్ బాబు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా పేద ప్రజలకు అండగా నిలబడి అనేక రకాల సౌకర్యాలు అందించి వారి ఆకలిని తీర్చిన స్వచ్ఛంద సంస్థ ఆర్డిటిని సేవ్ చేసేందుకు అనంతపురం జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు అందరం ఈ నెల 30న కలిసి ముఖ్యమంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తాం అన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, పరిటాల సునీతమ్మ, ఎంపీ బీకే పార్థసారధి, మంత్రి పయ్యావుల కేశవ్, సబితమ్మ అందరూ మాట్లాడామని 30తేదీన ముఖ్యమంత్రితో చర్చించేందుకు అపాయింట్మెంట్ తీసుకున్నామని తప్పకుండా ఆర్డీటీ సేవలు జిల్లాలో కొనసాగేలా వచ్చే నెల ప్రధాని మోడీని కూడా కలసి వినతిపత్రం ఇస్తామని తెలిపారు.

## అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు స్లిప్పులను తీసుకురావాలి

### జిల్లాలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురము మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీదారులకు సూచించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 445 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని అర్జీదారులకు సూచించారు. ఆ స్లిప్పుల ద్వారానే గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించి సమస్య పరిష్కారమైందా లేదా తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు.తాను అసిస్టెంట్ కలెక్టర్ గా జిల్లాలో పని చేస్తున్నప్పుడు కళ్యాణదుర్గంలో సబ్ కలెక్టర్ గా శిక్షణ తీసుకుంటున్న సమయంలో అప్పటి డిప్యూటీ కలెక్టర్ రామారావు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వడం చూశానన్నారు. ఆ కోచింగ్ పొందిన వారిలో చాలామంది ఎస్ఐలుగాను, ఇతర హోదాలలో పనిచేస్తున్నారన్నారు. మే 25వ తేదీన యూపీఎస్సీ ద్వారా నిర్వహించే సివిల్ సర్వీసెస్(ప్రిలిమినరీ) పరీక్ష - 2025 లో పాల్గొ నే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహించడానికి ఏ ఆర్ జి రిఫ్లెక్షన్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. వారికి జిల్లా యంత్రాంగం నుంచి సహకారం అందించాల న్నారు. ప్రతిభ అనేది ఢిల్లీ, హైదరాబాదులాంటి పట్టణాల్లోనే ఉండదని, అనంతపురంలాంటి ప్రాంతాల్లో కూడా ప్రతిభ గలవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఆర్థిక, ఇతర సమస్యలు అడ్డుకారాదనే ఉద్దేశంతో సివిల్ సర్వీసెస్ లో ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం సివిల్ సర్వీస్ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు మే 4వ తేదీన ఒక ఎంట్రెన్స్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఆ పరీక్ష నిర్వహించే ప్రాంతం మరియు సమయం తర్వాత తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆ ఎంట్రన్స్ టెస్ట్ లో మంచి మార్కులు తెచ్చుకున్న వారికి 20 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పశువులకు నీటి తొట్టెలను కూడా జిల్లాలో ఏర్పాటు చేయాల్సిందిగా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషన్ సొసైటీకి అనంతపురం ఆర్డీవో, సిబ్బంది డివిజన్లోని తహసిల్దార్లు రూ .75,000 విరాళాన్ని చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేశారు. కళ్యాణదుర్గం ఆర్డీవో, సిబ్బంది మరియు డివిజన్లోని తహసిల్దార్లు 70,000 రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 9 నుంచి పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల మే 9వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 12 రోజులపాటు నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. సోమవారం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రచార పత్రాలను ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్చార్యులు, తెదేపా నాయకులు, ఆలయ సిబ్బందితో కలిసి సాకే రమేష్ బాబు ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. 9వ తేదీన స్వామివారి ఉత్సవమూర్తులను ఆమిద్యాల నుంచి పెన్నహోబిలం ఆలయానికి విచ్చేయుట, 10 న ప్రాకారోత్సవం, 11న ఉదయం సింహ వాహనోత్సవం, సాయంత్రం చంద్రప్రభ వాహనోత్సవం, 12న ఉదయం గోవాహనోత్సవం, సాయంత్రం శేష వాహనోత్సవం, 13న సాయంత్రం హంస వాహనోత్సవం, 14న సాయంత్రం హనుమంత వాహనోత్సవం, 15న సాయంత్రం గరుడ వాహనోత్సవం, స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, 16న ఉదయం సూర్యప్రభ వాహనోత్సవం, సాయంత్రం ఐరావత వాహనోత్సవం, 17న బహుళ పంచమి శనివారం బ్రహ్మరథోత్సవం, 18న అశ్వవాహనం, 19న ధ్వజ అవరోహణం, స్వయనోత్సవం, 20 వ తేదీ బహుళ అష్టమి మంగళవారం ఉత్సవ విగ్రహాలను పెన్నహోబిలం నుంచి ఆమిద్యాల వెళ్ళుటతో బ్రహ్మోత్సవాలు ముగియునని దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు.



ఉత్సవాలకు లక్ష సంఖ్యలో వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాల ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. తాగునీరు, చలువ పందిళ్ళు, దర్శన ఏర్పాట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ముందస్తు ప్రణాళిక చర్యలపై ప్రత్యేక శ్రద్ధ కనుబరుస్తామని సాకే రమేష్ బాబు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుర్రం సుధాకర్, తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, మండల కార్యదర్శి జంగడి గోవిందు, నెట్టెం రాంబాబు, మాజీ సర్పంచ్ ఇంద్రావతి వెంకటేశులు, మాజీ ఎంపీపీ సుంకర రత్నమ్మ, నరేష్, వార్డు సభ్యులు రామాంజనేయులు, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ చలపతి, కోనాపురం రామాంజనేయులు, ఓబుల్ రెడ్డి, ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండురావు, రామకృష్ణ, సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన గ్రంథాలయాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంథాలయం నందు కూడా ఘనంగా ప్రారంభమైనవి. ఈ ప్రారంభ కార్యక్రమానికి గుంతకల్లు గ్రంథాలయాధికారి పి కమ్మన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి గా గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ కళ్యాణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి కమ్మన్న మాసట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రంథాలయాలలో వేసవి శిక్షణ శిబిరములలో భాగంగా గుంతకల్లు శాఖా గ్రంథాలయంలో కూడా ఘనంగా నిర్వహించుచున్నామని తెలిపారు. ఇందులో భాగంగా చిత్రలేఖనము, తెలుగు చదువుట, రాయించుట, గణితంలో మెలకువలు మొదలగు వాటిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథులు గా విచ్చేసిన వెంకటేశ్వరరావు మార్లడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిభిరాలను పిల్లకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం నందు గ్రంథాలయ సిబ్బంది ఎం హేమలత గ్రంథాలయంది కారిణి, సిబ్బంది సి రాము పాఠకులు పాల్గొన్నారు.

## విడపనకల్ గ్రంథాలయంలో విజ్ఞాన శిక్షణ శిబిరాలు



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రములో స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులు కొరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులచే పుస్తకములు, స్పోకెన్ ఇంగ్లీష్ చదివించడం, కథలు చెప్పించడం, డ్రాయింగ్, చెస్, ఆటలు మొదలగునవి నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు ప్రతిరోజు గ్రంథాలయంలో నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొని జ్ఞానాన్ని పెంపొందించుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు 36మంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల గ్రంథాలయం శాఖా ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించినట్లు గ్రంథాలయ శాఖ అధికారి జి. కృష్ణ తెలియజేశారు. ఈకార్యక్రమం ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11గంటల వరకు వుంటుందని తెలిపారు. సెలవులు మినహాయించి ప్రతి రోజు నిర్వహిస్తామన్నారు.ప్రతి రోజు పుస్తక పఠనం,కథలు, కథనాలు, క్యారం బోర్డు, చెస్, ఇండోర్ గేమ్స్ నిర్వహిస్తామని తెలియజేశారు.విద్యార్థి, విద్యార్థినీయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్డిటి సంస్థను కాపాడుకుంటాం..

### - ఫెర్రర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నిరసన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా పేద ప్రజలకు విశేష సేవలు అందించిన ఆర్డిటి సంస్థను పోరాటాలు చేసైనా కాపాడుకుంటామని జిల్లా దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమీపంలోని ఫెర్రర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఎనలేని సేవలందించిన ఆర్ డి టి సంస్థకు ఎఫ్ఆర్ సి ఏ నిధులను విడుదల చేసి పేద ప్రజల సేవలో వినియోగంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి, ఎం ఎస్ ఎఫ్ నాయకులు నగేష్, జై భీమ్ రామాంజనేయులు, జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పామిడి ఓబులేష్, ఎరుకల యువ సైన్యం పోలవీర,ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగ రామాంజనేయులు పాల్గొన్నారు.

## నాటుసారా ఊట ధ్వంసం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నాటు సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, నాగమద్దయ్య వారి ఆదేశాల మేరకు నవోదయం 2.0 లో భాగంగా సోమవారం నాటు సారాయి నిర్మూలన కొరకు బుక్కపట్నం మండలంలోని బీ కేటగిరికి చెందిన మదిరే బైలు, తాండ పరిసర ప్రాంతాలలో దాడులు నిర్వహించగా నల్లమాడ మండలం సానేవారిపల్లి కి చెందిన చియ్యేడు కృష్ణయ్య, చియ్యేడు కుమార్ ను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి 220 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేశారు. ఈ దాడులలో పుట్టపర్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు , మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణకు వెయ్యి రోజుల కార్యక్రమం

### - సూపర్‌వైజర్ చంద్రమ్మ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్:మాతా శిశు సంరక్షణ లో భాగంగా గర్భవతి స్థాయి నుండి చిన్నారికి రెండు సంవత్సరాలు వయసు వచ్చేవరకు తల్లి ,బిడ్డల ఆరోగ్య పరిరక్షణ, రక్తహీనత , మరణాల నిరోధానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, సమతుల పౌష్టికాహారం, వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం పోశం పక్వాడ కార్యక్రమం చేపట్టిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రమ్మ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని గుంజేపల్లి లో నిర్వహించిన పోశం పక్వాడా కార్యక్రమంలో పలువురు గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. గర్భవతులకు, బాలింతలకు, వెయ్యి రోజుల సంరక్షణ కార్యక్రమం గురించి, తల్లిపాల ప్రాముఖ్యత, అనుబంధ పోషకాల ప్రాధాన్యతను, వ్యాధి నిరోధక టీకాల గురించి, చిన్నారుల పాలనా పాలన ఆహారం అందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత గురించి, ముఖ్యంగా చిన్నారులకు తల్లి ఒడి ద్వారా అంది వెచ్చదనం ఉపయోగాలు గురించి వివరించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రమ్మ, విజయమ్మ, ముదిగుబ్బ సెక్టర్ అంగన్వాడి టీచర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# నైపుణ్యతను పెంపొందించాలి

### - గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ





**అనంతపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను, వివిధ కళల్లో ఉన్న ప్రతిభను మరింత పెంపొందించేలా కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. జూన్ 6 వరకు జరిగే ఈ శిక్షణ శిబిరా లను ప్రతి ఒక్క విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ అధ్యక్షత వహించగా గ్రంథాలయ సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ శ్రీ హరి రిటైర్డ్ డిఎస్పి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ - ఇంగ్లీష్ గ్రామర్ జీ.కే. శ్రీరాములు, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ - మోటివేషన్, డాక్టర్ బృందా అసిస్టెంట్ ప్రొఫెసర్, పర్సనాలిటీ డెవలప్మెంట్ వెంకటేశప్ప - యోగ, శ్రీ రమేష్ కుమార్ - డాన్స్, శ్రీ మహేష్,స్టోరీ టెల్లింగ్, శ్రీ వినోద్ కుమార్, డ్రాయింగ్ శ్రీ సూర్యనారాయణ పద్యాలు నీతి కథలు రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## భూసారం పెరిగి దిగుబడి సాధించేందుకు కృషి చేద్దాం

### - వ్యవసాయధికారి శ్రీనాథ్ రెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : భూమిలోని పోషకాలను గుర్తించి సరిపడా ఎరువులను వినియోగించేలా అన్నదాతలకు అవగాహన కల్పించి సాగు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్టు భూసార పరీక్షల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ అన్నారు. మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లోని రైతులకు వేసవిలో మట్టి నమూనాలను సేకరించి వాటి ఫలితాలను ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పరీక్షా విశ్లేషణ పత్రాలను అందజేయనుంది ఇప్పటికే జిల్లాలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో మట్టి నమూనాలు సేకరణ ప్రక్రియ మొదలుపెట్టడం జరిగింది మండలంలో 780 మట్టి నమూనాలను సేకరించడం జరుగుతుంది 14 రెవెన్యూ గ్రామాల పరిధిలో నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు మట్టి నమూనాలను గట్లు వెంట ఎరువులు చల్లిన ప్రదేశంలో కాలువలు పారే ప్రదేశాల్లో తీయరాదు పొలంలో నాలుగు నుంచి ఎనిమిది చోట్ల మట్టిని తీయాలి భూమి పై భాగంలోని చెత్తాచెదారాన్ని తొలగించి వి ఆకారంలో 15 సెంటీమీటర్లు గుంత తీయాలి పై నుండి కిందకు ఒకే మందంతో సేకరించాలి అలా పొలంలోని మట్టిని సేకరించి దానిని కలపాలి అనంతరం క్వార్టర్ ఇన్ పద్ధతిలో అరకిలో మిగిలేలా చేసి దానిని కవర్లో వేయాలి మట్టిని ప్రయోగశాలలో నేల రంగు స్వభావం ఉదజని సూచిక లవణ పరిమాణం సేంద్రియ కర్బనం నత్రజని భాస్వరం పొటాషియం ఎంత ఉందనేది పరీక్షిస్తారు అలాగే మట్టిలోనే సూక్ష్మస్తుల పోషకాలను గుర్తిస్తారు తదనగునంగా రైతులు ఎంత మోతాదులో ఎరువులు వినియోగించాలో తెలియజేసే పత్రాన్ని రైతులకు అందజేస్తారు అని వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో ముస్తఫా మండల వ్యవసాయ అధికారి శ్యాంసుందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్ కుమార్ బహుళార్థ విస్తరణ అధికారి ఓబుల పతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు మెడికల్ సర్టిఫికెట్ల అందజేత

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉమ్మడి అనంత పురం జిల్లాకు సంబంధించి మెడికల్ సర్టిఫికె ట్ల కోసం దరఖాస్తు చేసుకున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఉపాధ్యాయులకు 884 మెడికల్ సర్టిఫికెట్లను జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా ఈనెల 24 నుంచి 26 వరకు ప్రత్యేక క్యాంపు నిర్వహించి ఎందుకోసం ప్రత్యేక కృషి చేసిన ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు. వారికి ఆయన చేతుల మీదుగా మొమెంతోలను అందించారు. ఇందుకోసం ప్రత్యేక కృషి చేసిన ఉద్యోగులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి..

### - అనంతలో విశ్రాంత ఉద్యోగుల నిరసన ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సోమవారం జిల్లా కేంద్రంలో టవర్ క్లాక్ వద్ద జిల్లా విశ్రాంత ఉద్యోగులు, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి, దాడులకు పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని, అంటూ నినాదాలు చేస్తూ స్థానిక పెన్షనర్స్ భవన్ నుండి క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు పెద్దన గౌడ్, శీలా జయరామప్ప మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన పహల్గాంలో ప్రకృతి అందాలను తిలకిస్తూన్న భారతదేశ హిందువులను ఇరవై ఆరు మందిని నిర్దాక్షణంగా కాల్చి చంపడం అమానుషం, క్రూరమైన పిరికిపంద చర్య అన్నారు. ఈ దాడుల్లో అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఉగ్రవాద సంస్థలు లష్కర్ తోయబా లాంటి సంస్థలకు శిక్షణ నిచ్చి భారత దేశములోనికి అక్రమంగా ప్రవేశింపజేసి అరాచకాన్ని సృష్టిస్తున్న



పాకిస్థాన్ కు సరియైన గుణపాఠం చెప్పాలని, ఈ దుర్ఘటనకు పాల్పడిన ముష్కరులను హత మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌ. సలహాదారు గోవింద రాజులు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ జె. రవీంద్ర, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ కుమార్, నారాయణ, సంయుక్త కార్యదర్శులు క్రిష్టప్ప, పుల్లప్ప, వేణుగోపాల్, మధుసూదన్, జయరాం ఈసీ మెంబెర్స్ దివాకర్, సత్యనారాయణ, డి.సూర్యనారాయణ, వేణుగోపాల్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామిరెడ్డి, సభ్యులు వరదరాజులు, రామమూర్తి, పాల్గొన్నారు.

# నిండు ప్రాణం కాపాడిన సోమందేపల్లి జెడ్పిటిసి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని గేటు ఆంజనేయస్వామి సమీపంలో చిన్న ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జాతీయ రహదారి పై సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి సాయిసుదర్శన్ (29) బుల్లెట్ మీద బెంగళురు వెళ్ళి, తిరుగు ప్రయాణంలో చిన్న ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలోకి రాగానే తన బైకుకి రాయి అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి బోల్తా పడింది. అదే సమయం లో సోమందేపల్లి మండల జెడ్పిటిసి డిసి అశోక్ అదే మార్గంలో వస్తు క్షతగాత్రుడికి సహయ సాకారాలు అందించి, వెంటనే 108 కు సమాచారం అందించారు. ఐతే 108 రావడం అరగంట పడుతుంది అనడంతో జెడ్పిటిసి డిసి అశోక్ వెంటనే తన వాహనంలోనే సాయి సుదర్శన్ ను పెనుకోండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దగ్గరుండి చికిత్స చేయించారు. నిండు ప్రాణం విలువ వెల కట్టలేనిదని, రోడ్డు ప్రమాదాలు జరిగితే ఫోటోలు, వీడీయోలు తీయడం ఆపేసి ఆ ప్రాణాన్ని కాపాడాలీ అదే మానవ జీవితానికి



నిదర్శనం అన్నారు. డిసి అశోక్, ఆలస్యం చేయకుండా ఓ నిండు ప్రాణాన్ని కాపాడి ప్రాణ దాత అయ్యారు. అశోక్ అతని మిత్ర బృందం అతనికి అభినందనలు తెలియజేశారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలి

**-డివైఈవో కార్యాలయంలో సీసీ సోనీకి వినతి పత్రం**

**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలని డివైఈవో కార్యాలయంలో సీసీ సోనీకి పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్యు జిల్లా కార్యదర్శి బాబావలి పీడీఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు హర్ష కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు ప్రచారాలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. దానితోపాటు అధిక ఫీజులు వసూలు చేస్తు పాఠశాల ఆవరణలోనే




పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు యూనిఫామ్ టైలు షూస్ మరియు ఇతర సమగ్రి ఇక్కడే కొనాలని నిబంధన పెట్టి దాని రూపంలో కూడా అధిక ఫీజు వసూలు చేస్తున్నారు. అలాంటి పాఠశాలల పైన విద్యాశాఖ అధికారులు గుర్తించి శాఖ పురమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి భగత్ మరియు పెనుకొండ పట్టణ పిడిఎస్యు నాయకులు అనిల్, తజంబుల్, బాబావలి, కైఫ్, చిన్న, రిహాన్, ఉజెఫా, అద్నాన్ పాల్గొన్నారు.

## క్షుద్ర పూజలు చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదిలి గ్రామ స్మశాన వాటికలో ఆదివారం అమావాస్య సందర్భంగా కొంతమంది క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారని సీఐ బోయ శేఖర్ కి ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు బూదిలి గ్రామానికి చెందిన కలిముల్లా అతని కుమారుడు షేక్షావలి నాటు వైద్యం క్షుద్ర పూజలు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వారితోపాటు ముస్తఫా ఆదివారం అమావాస్య సందర్భంగా సర్కారు చింత తోపు నందు స్మశాన వాటికలో సమాధులు తవ్వి రాగి రేకుల పైన హుస్సేన్ సాబ్ కుటుంబ సభ్యులు మునీరాబాను మునావర్, ముజామిల్, ఈడిగ మురళి, కల్లుకుంట ఆంజనేయులు. అని పేర్లు రాసి సమాధుల కింద పాతిపెట్టారు క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న వారి జతలో వెళ్ళిన ముస్తఫా బాధితులకు వివరాలు తెలపడంతో అతనితో పాటు బాధితులు గోరంట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిజానిజాలు పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది.



## ఓవర్ హెడ్ ట్యాంకులు పరిశీలన

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీలో గల పాపిరెడ్డిపల్లి, చాకర్లపల్లి, సోమందేపల్లిలో బాలాజీ నగర్ దాదాపుగా 15 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సోమందేపల్లి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చడానికి ట్యాంకర్లను శుద్ధిచేసి తక్షణమే నీటి సరఫరా చేసి తాగునీటి సమస్య తీర్చాలని ఆదేశాలు మేరకు మండల నాయకులు హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరు గంటి చంద్రశేఖర్, మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, టౌన్ అధ్యక్షులు వడ్డె సూరి, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ఆర్డబ్ల్యుసి ఏవో మహేష్ పర్యవేక్షించడం జరిగినది. తక్షణమే వాటిని ఉపయోగించాలని అధికారులను నాయకులు కోరడమైనది.

## ప్రభుత్వ ఆసుపత్రికి బకెట్ల వితరణ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి మంగళవారం గర్భిణీ లకు వైద్య పరీక్షలు జరుగు తున్నాయి. ప్రభుత్వ వైద్యు లు ఓంకార్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరుగు తున్నా యి. ఇందులో భాగంగా గర్భిణిలకు నెలలో మూడు మంగళవారాలు అన్నదానం చేస్థున్నారు. మంత్రి సవితమ్మ ఓ వారం, తొగటవీర క్షత్రీయ సంఘం ఓ వారం, ముస్లిం మైనారిటీ సోదరులు ఓ వారం అన్నదానం చేస్తూన్నారు. ఇందులో భాగంగా గర్భిణిలకు అన్నదానం చేయడం కోసం మూడు బకెట్లను ముస్లిం మైనారిటి నాయకుడు యుడు కుళ్ళాయప్ప, మహబూబ్ బాషా సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఓంకార్, సిహెచ్ ఓ రవీంద్రకు అందించారు. గర్భిణీలకు చేసే అన్నదానం కు ఇంక ఎవైన సామాగ్రి అవసరమైతే అందిస్తామని వైద్యులు ఓంకార్ కు తెలిపారు.




## ఉచిత బాస్కెట్బాల్ వేసవి శిక్షణ శిబిరం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే ఒకటో తేదీ, గురువారం నుండి నెల రోజులపాటు స్థానిక కాలేజీ గ్రౌండ్ బాస్కెట్బాల్ క్రీడా మైదానంలో వేసవి శిక్షణ శిబిరం ఉచితంగా నిర్వహించబడునని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం ఉదయం, సాయంత్రం రెండు పూటలా నిర్వహించబడునని, జిల్లా క్రీడా సాధికారక సంస్థ, ఆత్మీయ ట్రస్ట్ సౌజన్యంతో జరిగే ఈ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, సెక్రటరీ వాయల్పాడు హిదయతుల్లా, కోచ్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9030944717, 9391710032 నెంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.



## 30వ కౌన్సిల్ సమావేశం

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఈ నెల 30వ తేదీ ఉదయం 11:30 గంటలకు అత్యవసర కౌన్సిల్ సమావేశమును నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొత్తం 11 అంశాలపై అజెండా తయారు చేయడం జరిగిందని, ఈ అజెండాను కౌన్సిల్ సమావేశంలో చదివి, ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే కౌన్సిల్లోనే చర్చించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పట్టణములో నీటి సమస్య, వీధిలైట్లు, తదితర సమస్యలను కూడా చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున సకాలంలో కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు అందరూ కూడా హాజరు కావాలని తెలిపారు.

## ప్రారంభమైన వేసవి శిక్షణ కార్యక్రమాలు

**- గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కథలు చెప్పడం, చదవడం, పుస్తకాలు చదివించడం, పుస్తకము పై సమీక్ష, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, డాన్స్, క్విజ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సోమవారం రోజున ఉపాధ్యాయుడు ముత్యాలప్ప విద్యార్థులకు కథలు చెప్పడం జరిగిందని తెలిపారు. అనంతరం డాన్స్ ప్రోగ్రాం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్ లతో పాటు 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ బాధితురాలికి నిత్యవసర సరుకులు పంపిణీ

**- కన్నా వెంకటేష్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజవర్గం ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఒంటరి మహిళ నారాయణమ్మ కి గత సంవత్సరం నుంచి క్యాన్సర్ తో బాధపడుతూ కర్నూల్లో చికిత్స తీసుకుంటూ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి బాగాలేదని మిత్రుల, సోషల్ మీడియా ద్వారా తెలిసిన వెంటనే గార్లదిన్నె మండలానికి చెందిన హేమలత, శ్రీలత వెంటనే స్పందించి 20 కేజీలు బియ్యం ఒక నెల సరిపడే సరుకులు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో హేమలత మాట్లాడుతూ ఈరోజు నారాయణమ్మ పరిస్థితి చూసి చాలా బాధగా అనిపించింది అని, సమాజానికి శ్రేయస్ కోసం నా వంతుగా మా మిత్రులు శ్రీలత, సహకారంతో మా వంతుగా సరుకులు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు శ్రీలత మాట్లాడుతూ నారాయణమ్మ పరిస్థితి చాలా బాధ కలిగించింది అని, ఇంకా ఎవరైనా దాతలు దయ చూపి నారాయణమ్మకు సహకారాలు అందించాలని కోరారు. భవిష్యత్తులో నారాయణమ్మకి అన్ని విధాలుగా మా వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో హేమలత, శ్రీలత, ఆకుతోటపల్లి వెంకటేష్, కన్నా వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ప్రారంభం

**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** గ్రంథాలయంలో సోమవారం రోజు వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని సరస్వతి చిత్ర పటానికి పూలమల వేసి గ్రంథాలయ అధికారి జయరాం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిరోజూ ఉదయం 8:గంటల నుంచి11: గంటలవరకు నిర్వహించబడుననీ తెలిపారు కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రంగారెడ్డి, నాగలింగారెడ్డి,నారాయణస్వామి,నాగేంద్ర, 20 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మే 1నుండి ఆర్డిటి ఉచిత క్రికెట్ వేసవి శిబిరం

**- కోచ్ రాజశేఖర్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని తారకరామాపురం క్రీడా మైదానంలో మే ఒకటవ తేదీ నుండి ఉచిత వేసవి క్రికెట్ శిబిరమును నిర్వహిస్తున్నట్లు కోచ్ రాజశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డిటి స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 18 సంవత్సరాల లోపు గల బాల బాలికలు అర్హులని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు సెల్ నెంబర్ 9985929285 కాల్ చేసి మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చు అని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# వైద్యాధికారి కార్యాలయం ముందు నిరవధిక దీక్షలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:– సమస్యలు పరిష్కరించాలని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు ప్లకార్డు లు చేత పట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిహెచ్వోలు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అనేక సంవత్స రాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సెంటివులు సక్రమంగా ఇవ్వడం లేదని వాపోయారు. ఈపీఎఫ్ఓ వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ఓ ఉద్యోగులతో సమానంగా 23% హైక్ అమలు పరచాలన్నారు. ఆరు సంవత్సరాలు రూరల్ పరిధిలో పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగంలో చేరిన వారిని రెగ్యులర్ అయ్యి చేశారని, ఎం.ఎల్.హెచ్.పి సిహెచ్ఓలకు మాత్రమే అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించి ఇన్సెంటివ్ లు సకాలంలో చెల్లించాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కరించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# 30వ తేదీ లోపల రేషన్ కార్డులు ఈకేవైసీ చేయించుకోండి..

## – టిడిపి మండల అధ్యక్షుడు ఎన్, లక్ష్మీనారాయణ



మడకశిర మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ కార్డుదారులను అప్రమత్తం చేసింది రేషన్ కార్డులో పేరు ఉండి ఈకేవై సి,చేయని వారు ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని సూచించింది సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డు కీలకం కావడంతో ఈ కేవైసీ తప్పనిసరి చేసింది రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల వద్ద ఈ కేవైసీ నమోదు ప్రక్రియ అందుబాటులో ఉందిఈ సందర్భంగా..సత్యసాయి జిల్లా మడకశిర మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..ప్రతి ఒక్క కార్డు లబ్ధిదారుడు ఈనెల 30వ తేదీ లోపల ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా ప్రజలను కోరడమైనది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జెల్లీ గోపి యాదవ్



శింగనమల,మేజర్ న్యూస్ : వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాల మేరకు వైసీపీ జిల్లా యువజన విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు గా శింగనమల మండల కేంద్రానికి చెందిన జెల్లీ గోపి యాదవ్ నీ నియమిస్తూ పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, తరిమెల వంశీ గోకుల్ రెడ్డి మరియు శింగనమల నియోజకవర్గ వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దాతల సహాయంతో అన్నదానం



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేం ద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదానం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేం ద్ర స్వామి గుడి వద్ద 80 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్ .ఓబులేసు,యం.వి సుబ్బయ్య,కేశంరెడ్డి మహేశ్వర్ రెడ్డి,బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన జీవనశైలి అవసర మని సిడిపిఓ రాధిక తెలిపారు. సోమవారం ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాల సందర్భం గా ఎంపీడీవో ఆఫీస్ నందు అంగన్వాడి సూపర్వైజర్లు నరసమ్మ, మౌలాబి, అంగన్వాడీ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యం తో పాటు అమృతంలా పని చేస్తుందన్నారు. అలాగే గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం మూలంగా వివిధ వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. గర్భిణులు, బాలిం తలు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని తెలిపారు. ఆకుకూరలు, కాయకూరలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# దేశ ప్రతిష్టను దెబ్బతీసే దుండగులను కఠినంగా శిక్షించాలి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్:దేశ ప్రతిష్టను అప్రతిష్టపాలు చేసేలా, హింసను పెంచి దేశ ప్రజల మధ్య కలహా లు సృష్టించేలా అమాయక ప్రజలు, పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 30 మంది మృతికి, పలువురికి తీవ్ర గాయాలు కావడానికి కారకులైన దేశద్రోహులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమాయకులపై జరిగిన దాడి పిరికి పంద చర్యగా ఆయన అభివర్ణించారు. మతవిద్వేషంతో విచక్షణారహితంగా దాడులు చేస్తూ అమాయకులను బలిగొంటూ, దేశంలో శాంతి భద్రతలను విఘాతాన్ని, అమాయకుల ఆస్తి ప్రాణ నష్టాలకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చేపట్టాలని ఆయన కోరారు.గత దశాబ్దాలుగా మతవి ద్వేషాలతో అట్టుడికిన కాశ్మీర్ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా అభివృద్ధి బాట పట్టి ప్రజలు ప్రశాంత జీవనం సాగిస్తున్నా రని, ప్రపంచ వ్యాప్తం గా గల ప్రజలు కాశ్మీర్ రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాట కేంద్రంగా గుర్తించి పర్యటనలకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో పర్యాటకులు పెద్ద ఎత్తున పర్యటిస్తున్న కాశ్మీర్ రాష్ట్రంలోని అనంత నాగు జిల్లా లోని పహాలుగా సమీపాన గల అందమైన లోయలో పర్యాటకు భయ భ్రాంతులు చేయడా నికి, తమ కక్ష తీర్చుకోవడానికి విచక్షణారహి తంగా కాల్పులకు తెగబడ్డారన్నారు. వస్తున్న విధంసకారు లను గుర్తించి కఠినంగా శిక్షించాలని, భారతదేశ పరువు ప్రతిష్టలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మాల పాటి రామకృష్ణ, నాగభూషణ, నారాయణ పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పక్షోత్సవాలు



లేపాక్షి ,మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ఆర్ డి టి ఆఫీసు నందు సోమవారం ఐసిడి ఎస్ సిడిపిఓ శాంతి ఆధ్వర్యంలో పౌష్టికా హార పక్షోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చిరంజీవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టిగా ఆహారంతో పాటు మన చుట్టుపక్కల చౌకగా దొరికే ఆకుకూరలను, పండ్లు, పప్పుధాన్యాలను, గింజధాన్యాలను తప్పక తీసుకోవాలని తెలియ జేశారు. సమతుల్యమైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండగలు గుతారని తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి మాట్లాడుతూ మన అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని కుటుంబంలో అందరికీ పెట్టకుండా లబ్ధిదారులకు మాత్రమే పెట్టినట్లయితే మంచి ఆరోగ్యవం తమైన బిడ్డకు జన్మనిచ్చే వారంగా ఉంటారని తెలియజేశారు. మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టమోటాకు ఆరెంజ్ కు ఉన్న తేడా గురించి వాటిలో ఉన్న పోషక విలువల గురించి తెలియజేశారు. తల్లి బిడ్డ సంక్షేమాన్ని పోషక ఆహార ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమం నిర్వహించి, ఆరు నెలలు నిండిన చంటి బిడ్డలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది అంగన్వాడి సూపర్వైజర్లు, అంగ వర్కర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి డాక్టర్ బత్తలహరి ప్రసాద్ విరాళం



కదిరి , మేజర్ న్యూస్ : నల్లచెరువు మండలం కదిరి పూలకుంట పంచాయతీ ధామ వాండ్ల పల్లి లో నిర్మిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి వైసీపీ రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. 1,65,000 లక్షల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.

# తిలక్ నగర్ కాలనీలో విస్తృతంగా కార్డెన్ సెర్చ్



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిలక్ నగర్ కాలనీలో హిందూపు రం డీఎస్పీ కేవీ మహేష్ పర్యవేక్షణలో రూరల్ సీఐ జనార్దన్, మండల ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తు ల ఇళ్లతో పాటు రౌడీషీటర్, ట్రబుల్ మాంగర్స్ ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అక్ర మంగా మద్యం అమ్మే నివాసాలను ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులకు రోడ్డు సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు అల్లర్ల జోలికి వెళ్లి తమ కుటుంబాలు, జీవితాలు నాశనం చేసుకోవద్దని స్థానిక తిలక్ నగర్ ప్రజలకు సూచించారు.

# స్మశానానికి ప్రహరీ మంజూరు చేయాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇ నగలూరు అంబేద్కర్ కాలనీవాసులు సోమవారం గ్రీవెన్స్ లో తమకు సంబంధించిన స్మశానానికి ప్రభుత్వం తరఫున వెంట నే ప్రహరీ గోడ మంజూరు చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం( సిపిఐ) జిల్లా కార్యదర్శి కదిరిప్ప ఆధ్వర్యంలో తహసిల్దార్ అనంత చారి, ఎంపీడీఓ విల్సన్లకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా కదిరప్ప మాట్లాడుతూ.. సర్వేనెంబర్ 631 స్మశాన వాటికలో కంప చెట్లు, ఉండడంతో అసౌకర్యంగా ఉందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా ముళ్ళ కంపలు, తొలగింపు, ప్రహరీ గోడ నిర్మాణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన అధికారులు తక్షణమే ఈ సమస్యపై జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు పనులు కల్పించి వలసలు నివారించాలని ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సి,పి,ఐ, మండల కార్యదర్శి చలపతి నాయుడు, రత్న బాయి, సుధాకర, రామచంద్ర, కాలనీవాసులు, అంజనప్ప, లక్ష్మన్న, రామప్ప, ఓబులేసు, కిష్టప్ప, గంగులమ్మ, గంగన్న, ఆదిలక్ష్మి, మంగమ్మ, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వ్యవసాయ డ్రిప్ పైపులు చోరీ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మిట్టపల్లి పంచాయతీ మల్లాపల్లి గ్రామానికి చెందిన బూదిలి సాంబశివారెడ్డికి చెందిన పొలంలో ఉన్న డ్రిప్ పైపులు చోరీకి గురైనట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. చోరీకి గురైన పైపులు విషయమై సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. తనకు న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.

# పోస్టర్ల ఆవిష్కరణ

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు రెడ్డి సంస్థ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. బాల్య వివాహ ముక్తా భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలను నిరోధించాలంటే మత పెద్దల బాధ్యత ఉందని అందుకోసం అన్ని మతాల పెద్దలకు అవగాహన కల్పిస్తున్నామని అందులో భాగంగానే పోస్టర్లను విడుదల చేయడం జరిగిందని రెడ్స్ సంస్థ అధ్యక్షురాలు భానుజా తెలిపారు. అమ్మాయికి 18 సంవత్సరాల వివాహ వయసు వచ్చిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ ఎల్లప్ప, మెహతాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



# చిరుధాన్యాల స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి : కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చిరుధాన్యాలకు సంబంధించిన స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో గుడిబండ వ్యవసాయ మరియు అనుబంధ రైతు ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘాల స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని



తనిఖీ చేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన కిషోర్ వికాసం గోడపత్రికను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కిషోర్ వికాసం సమ్మర్ క్యాంప్ ప్రతి గ్రామ వార్డు నందు కిషోర్ బాలికలకు ముఖ్యంగా 15 నుంచి 18 సంవత్సరాలు గల అమ్మాయిలకు గ్రూప్స్ ఏర్పాటు చేసి ప్రతి మంగళవారం, శుక్రవారం ఆ పరిధి లో ఉండే మహిళా పోలీస్ , ఏఎన్ఎం, అంగన్వాడి వర్కర్ వివో హెచ్ కలిసి 12 అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు.

# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ మెరుగుదలకు సమన్వయంతో పని చేయండి

## – జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ట్రాఫిక్ మెరుగుదలకు అంకితబావం, సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్ కన్వెన్సన్ హాలులో ట్రాఫిక్ %డ% నగర పోలీసులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి దిశానిర్ధేశం చేశారు. క్లాక్ టవర్, శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్, తాడిపత్రి బస్టాండు, పాతవూరు, గాంధీబజార్, ఎన్టీఆర్ సర్కిల్ , చంద్ర హాస్పిటల్ సర్కిల్, రుద్రం పేట సర్కిల్, బళ్లారి బైపాస్ కూడళి, జాతీయ రహదారిపైకి కలిసే



సర్వీసు రోడ్లు, ప్రధాన రహదారులపై కొనసాగుతోన్న వాహనాల రాకపోకలను మరియు సిగ్నల్స్ సమీక్షించారు. ఆయా కేటాయించిన పాయింట్లలో పక్కాగా విధుల్లో ఉండటంతో పాటు ప్రజలు, వాహనదారులు అసౌకర్యానికి గురికాకుండా యాక్టివ్ గా పని చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంటు పెంచాలన్నారు. డ్రంకన్ డ్రైవ్ , ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ గారు ఈసందర్భంగా సూచించారు. దీంతో ముగ్గురు పోలీసులు వేర్వేరుగా వారు వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ గారి దృష్టికి తీసుకురాగా అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ట్రాఫిక్ పోలీసులు ఈ సమావేశంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు వెంకటేష్ నాయక్, కనుమూరి సాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్, శాంతిలాల్, ట్రాఫిక్ ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా

# ఎమ్మెల్యే బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రదానం

## – పురంలో టిడిపి నాయకులు సంబరాలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో స్థానిక నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నందు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస రావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య ఎంతో ఆనందంతో బాణసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అసమాన నటనాచాతుర్యంతో తెలుగు ప్రేక్షకులను మెప్పించి వారి హృదయాల్లో చరగలేని



ముద్ర వేసుకొని కేంద్ర ప్రభుత్వం చే పద్మభూషణ్ అవార్డు అందుకొన్న శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. సినీ పరిశ్రమలో గత ఐదు దశాబ్దాలుగా నటనలో అందిస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం బాలకృష్ణ కు పద్మభూషణ్ అవార్డు ఎంపిక చేసింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్.బి.కె ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# చట్ట పరిధిలో న్యాయం చేయాలి : ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక )కు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులోసోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ,జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, డీఎస్పీలు విజయ్ కుమార్, ఆదినారాయణ , లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : తనకల్లు మండలం కేవలం తండాకు చెందిన కుర్రు శ్రీనివాస్ నాయక్ కు ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా 30,135 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తన స్వగృహంలో బాధితుడికి సీఎంఆర్ ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశారు.




# మళ్లీ అధికారంలోకి వస్తామంటూ జగన్మోహన్ రెడ్డి పగటి కలలు

## – 20 ఏళ్లుగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు – ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడిచిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయలేదంటూ మళ్లీ మనదే అధికారమని జగన్మోహన్ రెడ్డి పగటి కలలు కంటున్నారని, అవి ఎప్పుడు కలలుగానే మిగిలిపో తాయని ఎమ్మెల్యే కందుకంట వెంకట ప్రసాద్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని తాయి గ్రాండ్ నందు నంబులపూలకుంట మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన రాజకీయ జీవితంలో 20 సంవత్సరాలు కదిరి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రతిపక్షంలో పోరాటం చేశామని తెలిపారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉందని ప్రతి కార్యకర్తను అండగా ఉండటంతో పాటు వారి సంక్షేమానికి పాటుపడతానని ఎమ్మెల్యే తెలియజేశారు. వైసిపి పాలనలో అవినీతి పెరిగిపోయిందని విచ్చలవిడిగా మద్యం ఇసుక ,మట్టి, మాఫియాలు చెలరేగి దోచుకున్నారని విమర్శించారు. పిఆర్సి అంజనేయులు నటి జత్వాని కేసులో పాపం పండిందంటూ విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం మన దేనంటూ ప్రజలను మోసం చేయడానికి చూస్తున్నారని ఆయన ఐదేళ్ల పాలనలో ఏం జరిగిందో రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయనకు మనమంతా బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటానని ఎమ్మెల్యే నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో మహిళా నాయకురాలు పర్వీన్ భాను, కెపీ అంజనప్ప నాయుడు, సర్పంచ్ శ్రీరాములు నాయుడు, దండే రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేంతవరకు

# రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తాం

**- ఆర్టీసీ ఉద్యోగుల డిపో సెక్రటరీ మధుసూదన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంతవరకు రిలే నిరాహార దీక్షలను ఆపమని డిపో సెక్రెటరీ కె.మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా మొదటిరోజు ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వి రమణ హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నిరాహార దీక్ష శిబిరంలో జోనల్ ఉపాధ్యక్షులు బి ఎన్ శేఖర్, డిపో కార్యదర్శి మధుసూదన్, గ్యారేజ్ కార్యదర్శి హరికృష్ణ, శ్రీనివాసులు, మంజునాథ్, గోపాల్, అహ్మద్ నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. దీక్షలో పాల్గొన్న వారందరికీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణ పొలహారం వేసి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగుల ఉద్యోగ భద్రత సర్కులర్ అన్ని డిపాలలో వెంటనే అమలు చేయాలని, అక్రమ సస్పెన్స్ ను రిమూవల్స్ ఆపాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన పదోన్నతులను వెంటనే నిర్వహించాలని తెలిపారు. ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీలో మాదిరిగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్సును 150 రూపాయల నుండి 400 రూపాయలకు పెంచాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమూ లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలని వారు తెలిపారు. ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని, డబుల్ డ్యూటీల నగదును పెంచాలని, కార్యాలయ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలని, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కోశాధికారి వైవిఆర్ రెడ్డి, గ్యారేజీ అధ్యక్షుడు కుమార్, సీనియర్ నాయకులు మాధవ, ఎంసిజి.రావు, గోపాల్ అధిక సంఖ్యలో డిపో సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ ఉద్యోగుల రిలేదీక్షలు




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాయదుర్గం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి హెచ్.టీ. స్వామి ఆధ్వర్యంలో సోమవారం డిపో వద్ద 10 మంది ఆర్టీసీ ఉద్యోగులు రిలే దీక్షలు చేపట్టారు. ఈ రిలేదీక్షలను రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. నాగరాజు, జోనల్ ఉపాధ్యక్షులు ఎంఎండీ షఫి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల ప్రధానమైన డిమాండ్లు పరిష్కరించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్న యాజమాన్యం తీరును నిరసిస్తూ ఈనెల రెండు, మూడు తేదీల్లో ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యామని, 10,11వ తేదీల్లో గేట్ ధర్నాలు, 17వ తేదీన ప్లకార్డుల ప్రదర్శన చేపట్టినా యాజమాన్యం మొండివైఖరి అవలంభిస్తోందని ఆరోపించారు. మేనేజ్ మెంట్ నిర్లక్ష్య దోరణిని నిరసిస్తూ ప్రస్తుతం రెండురోజుల పాటు రిలేదీక్షలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూఏ డిపో అధ్యక్షులు టీఎస్కే జిలాన్, రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవినాయక్, జాయింట్ సెక్రటరీ ఎం. శిద్దేష్, గ్యారేజ్ కార్యదర్శి సతీష్ కుమార్, కోశాధికారి కేవై కుమార్ తో పాటు నాయకులు రమేష్, చంద్రశేఖర్ అనిల్ కుమార్, రామాంజినేయులు, రవీంద్రనాథ్, మాలిక్ భాష విజయ్ కుమార్, రాజు, తిరుపాల్, కేఎస్ వలి, ఎర్రిస్వామి తదితర ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించండి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** వైద్య ఆరోగ్య శాఖ లోని నేషనల్ హెల్త్ మిషన్ కింద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లుగా పని చేస్తున్నా, గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాము, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా ఈరోజు అనంతపురము జిల్లా కేంద్రం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆఫీసు ఎదురుగా కార్యక్రమం చేయడం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ లోని నేషనల్ హెల్త్ మిషన్ కింద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు లుగా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన శాంతియుతమైన నిరసన కార్యక్రమం లో భాగంగా ఈరోజు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు లు అనంతపురం లో నిరవధిక సమ్మె చేయడం జరిగింది.

6 సంవత్సరాలు దాటిన సిహెచ్ఓ లను క్రమంబద్ధికరించాలి, ఎన్ హెచ్ ఎం లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ఆర్థికమైన మరియు ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలి. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలియచేస్తున్నాము. ఈ కార్యక్రమం లో ఏపీఎంసీఏ నాయకులు గణేష్ కుమార్, హరినాథ్ గౌరీ, దివ్య మరియు జిల్లా నలుమూల నుంచి పెద్ద ఎత్తున కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ఆర్టీసీ మహిళా ఉద్యోగులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమిటీ మార్చి 25న ఎండికిచ్చిన మెమరాండంలోని అన్ని అంశాలను పరిష్కరించాలని మూడు పర్యాయాలు ధర్నా కార్యక్రమం నిర్వహించినప్పటికీ కూడా ఎండి నుంచి ఏ మాత్రం చలనం లేకపోవడంతో నాలుగో విడత రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చినందున హిందూపురం డిపో నందు మొదటి రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డిపో సెక్రటరీ సి వెంకటేసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ సెక్రెటరీ ఎం చెన్నారెడ్డి దీక్షా శిబిరం పర్యవేక్షకులుగా రీజినల్ సెక్రెటరీ టి షబ్బీర్ పాల్గొన్నారు. సోమవారం నిరాహార దీక్షలో మహిళా కండక్టర్లు బి నాగలక్ష్మి, డీ.కే సువర్ణమ్మ, ఎం పద్మావతి, సి. సరస్వతి, సి అరుణలతో పాటు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండించిన శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయం నగరపురవీధుల్లో కొవ్వొత్తులతో భారీ శాంతి ర్యాలీ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జమ్మూ కాశ్మీర్ పహల్గావ్ లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అశోక్ నగర్ శ్రీరామ సమేత శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు అంబటి పణి రాజు తెలిపారు. సోమవారం స్థానిక అశోక్ నగర్ దేవాలయం నుండి సప్తగిరి సర్కిల్ తిరిగి దేవాలయం వరకు కొవ్వొత్తులతో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అంబటి కరుణాదేవి, వెంకటకృష్ణారెడ్డి, సంతోష్, బయన్న గారి బద్రీనాథ్, రవీంద్ర, మంజుల దీప వీణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శివానంద కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:–** మండల పరిధిలోని దయ్యాలకుంటపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త శివానంద రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శ్రావణ మేస్త్రి ఓదార్చారి. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన భౌతికానికి నివాళులర్పించి, శివానంద కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**-గ్రంథాలయ అధికారి వీరనారాయణరెడ్డి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గ్రంథాలయ శాఖలో నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి వీరనారాయణరెడ్డి అన్నారు . సోమవారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలనుప్రారంభించారు . ఈ విజ్ఞాన శిబిరాలు ఈనెల 28 నుండి మే నెల 6 తేదీ వరకు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవికాలంలో విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఈ విజ్ఞాన శిబిరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకునేలా చూడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు .

## యోగాసన పోటీలకు వేసవి సెలవులలో శిక్షణ..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా , రాష్ట్ర, జాతీయ స్థాయిలలో జరిగే యోగా పోటీలకు ప్రత్యేక యోగా శిక్షణ శిబిరములు 9 సం నుండి 20 సం వయస్సు వున్న బాలబాలికలకు వేసవి సెలవులలో 40 రోజుల యోగా శిక్షణ కార్యక్రమం

విధార్ధిని విదార్థులు కొరకు యోగా పోటీల్లో రాణించుటకు జరుగు ఈ ప్రత్యేక శిక్షణ అనంతపురం పట్టణంలోని ఆరు వివిధ ప్రదేశముల లో అంటే రెవెన్యూ కాలనీ లోని షిర్డీ నగర్,రామ్ నగర్,సోమనాథ్ నగర్,కోర్టు రోడ్, సంగమేశ్ నగర్,కొవ్వూరు నగర్, మొదటి రోడ్ లలో అనుభవజ్ఞులు అయిన యోగా మాస్టర్ ల ద్వారా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ శిక్షణ మే 1 వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలని యోగసాన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్ రెడ్డి కోరారు. మరిన్ని వివరములకు రిజిస్ట్రేషన్ కొరకు 94412 52258, 9393938449 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.



## కూలీలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించండి..

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అడిగిన వారందరికీ ఉపాధిహామీ పనులు కల్పించాలని సీపీఎం నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు.ఈ మేరకు శింగనమల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బ్రహ్మయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ శింగనమల మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి గ్రామాల్లో కూలీలు వలసలు పోకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో గ్రామసభలు ద్వారా ఉపాధిహామి కూలీలకు పనులు కల్పించడంతో పాటు పెండింగ్ బిల్లులు వెంటనే కూలీల ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు.ఏడాదిలో 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలీ వేతనం 600 అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి భాస్కర్,నాగేంద్ర,కుల్లాయిస్వామి, పుల్లయ్య,సూర్య ప్రకాష్, సుంకన్న,రామాంజనేయులు, సంధ్యారాణి,సుబ్బమ్మ, పాల్గొన్నారు.

## నిరుపేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలి.. సిపిఎం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని సోమ వారం స్థానిక తహ సీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. వందలాది మంది నిరుపేదలు సొంత గ్రామాల్లో జీవనోపాధి లభించక దశా బ్దాల క్రితమే మండల కేంద్రానికి వలస వచ్చారని, ఇక్కడ సరైన ఆదాయం లేక సొంత ఇల్లు స్థలాలు కొనలేక బాడుగ ఇళ్లల్లో జీవనం సాగిస్తున్నారు, అలాగే గ్రామాలలోని నిరుపేదలు సరైన ఆదాయ వనరులు లేక సొంత స్థలాలు ఇల్లు లేక దుర్భర జీవనం సాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు అర్హులైన అందరికీ ప్రభుత్వ ఇల్లు మంజూ రు చేయకపోవడంతో నేటికీ సొంత ఇల్లు లేక వందలాది మంది నిరుపేదలు సొంత ఇళ్ళ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి నాయకులు అర్హులైన నిరుపేదలందరికీ పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలాలు మంజూరు చేసి పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సుమారు సంవత్సర కాలం గడుస్తున్న ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ స్థలాలు పక్కా ఇల్లు మంజూరు చేయాలన్నారు. అక్రమ కట్టడాలను తొలగిం చేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు తాసిల్దార్ నారాయణ స్వామికి వినతిపత్రం అందజేశారు. మసీదు దారిలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగిస్తా మని, నిరుపేదలను గుర్తించి జాబితాను ప్రభుత్వానికి అందిస్తామని తాసిల్దార్ నారాయ ణస్వామి హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి ఆటో పెద్దన్న, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబ జాన్, చర్మాల ఫక్రుద్దీన్, అల్లా బకాష్, పకీరప్ప పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

మడకశిర మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీని జనసేన నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ మాట్లాడుతూ, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, దేశంలో మరెక్కడైనా ఇటువంటి దాడులు జరగకుండా చూసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమం లో మడకశిర పట్టణ అధ్యక్షుడు టి యశ్వంత్ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు చిరు (నాగరాజు),మడకశిర పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, హరీష్ కుమార్ నాయక్, కాచికుంట సురేష్, వైబిహల్లి దొడయ్య, రాధాకృష్ణ బాలాజీ, వేణు, కళ్యాణ్, గుదిబండ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్ కార్యాలయాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి..

### – జిల్లా కలెక్టర్ కు బీసీ సురేష్ విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిబాపూ పూలే (బిసి) గురుకుల పాఠశాలల అనంతపురం జిల్లా కన్వీనర్ కార్యాలయాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర నాయకులు బిసి సురేష్ సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సురేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఐదు బీసీ గురుకుల పాఠశాలలు ఉన్నాయని, వచ్చే విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశాలకు వేలమంది విద్యార్థులు ఇటీవలే అర్హత పరీక్షలు రాశారని, అయితే జిల్లా కన్వీనర్ ను ఎక్కడో మారుమూల కొనకొండ్ల పాఠశాల ప్రిన్సిపాల్ కు బాధ్యతలు ఇవ్వడంతో, జిల్లాలోని బీసీ విద్యార్థులు, తల్లిదండ్రులు వివిధ సర్టిఫికెట్లు, అడ్మిషన్ల సమాచారం తదితరు వాటికోసం జిల్లా కన్వీనర్ కార్యాలయానికి వెళ్లాలంటే సుదూర ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందని, వాహనాల సౌకర్యం కూడా సరిగ్గా లేదని జిల్లా కలెక్టర్కు వివరించారు. అంబేద్కర్ గురుకుల్ పాఠశాల ఉమ్మడి జిల్లా కన్వీనర్, గిరిజన గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కార్యాలయం రెండు కార్యాలయాలు కూడా జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేశారని, కానీ బీసీ గురుకులల కార్యాలయం ఇంతవరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయకపోవడంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని బీసీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎక్కడో మారుమూల జిల్లా కన్వీనర్ కార్యానికి వెళ్లాలంటే అనేక వ్యయ ప్రయాసలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా బీసీ గురుకులాల కన్వీనర్ ఎవరు మారారో , అతని సెల్ నెంబర్ కూడా జిల్లాలోని బీసీ విద్యార్థులకు తెలియదని, ఎవరైనా కన్వీనర్ నెంబర్ కనుక్కొని ఫోన్ చేస్తే ఆయన స్పందించడం లేదని, కనీసం ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలను ఎక్కడ పత్రిక ప్రకటన ద్వారా విడుదల చేయలేదని, అసలు బీసీ గురుకులాల పాఠశాలలో ఏం జరుగుతోందో కూడా జిల్లాలో బీసీ విద్యార్థులకు, ప్రజలకు అర్థం కావడంలేదని కలెక్టర్ కు వివరించారు. బీసీ విద్యార్థులు అత్యధికంగా జిల్లాలో ఉన్నారని, విద్యార్థుల ప్రయోజనార్థం జిల్లా కేంద్రంలోని బీసీ గురుకుల కన్వీనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బీసీ సురేష్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రమేష్ ,లోహిత్, రాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్ వద్దు..

### – సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టత ఇవ్వండి..

### – వైస్సార్సీపీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహా మూర్తి



**మడకశిర, మేజర్ న్యూస్** :అమలకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ పేద ప్రజలను సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను కష్టాలకు గురి చేస్తూ, మభ్య పెట్టె ప్రయత్నం చేస్తున్నారని వైస్సార్సీపీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సీఎం చంద్రబాబు నాయుడు ఏనాడు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన చరిత్ర లేదన్నారు.. ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇంటింటా వెళ్లి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రచారం చేశారు కానీ అధికారంలోకి వచ్చి 11 నెలలైనా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్నా రన్నారు..అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి పై చంద్రబాబు నా ధ్యాస అని చెప్పడం మాత్రమేనని ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. నిత్యము డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మడకశిర లో మున్సిపాలిటీలో కౌన్సిలర్ల సంఖ్యా బలం లేకపోయినా మిగిలిన 10 నెలల కాలానికి ప్రజాస్వామ్యబద్ధంగా వైయస్సార్ పార్టీ గుర్తుపై గెలిచినటువంటి వైసిపి కౌన్సిలర్లను టిడిపి కాండువాలు కప్పి ప్రస్తుతమున్న మున్సిపల్ చైర్మన్ ను మార్చాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటమిలు వస్తూ ఉంటాయి ఇలా చేయాలనుకోవడం తప్పు ప్రజాస్వామ్యబద్ధంగా మీరు పూర్తి మెజార్టీతో గెలిచి చైర్మన్ ను కైవాసం చేసుకుంటే ప్రజలు హర్షిస్తారే తప్ప ఇలాంటి కుటీలమైన రాజకీయాలను ప్రజలు చీదరించుకుంటారన్నారు. దొడ్డి దారిన మున్సిపల్ చైర్మన్ కైవాసం చేసుకోవాలనుకోవడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు.సూపర్ సిక్స్ హామీలతో రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం మభ్య పెడుతున్నదని ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచినప్పటికీ ఒక్క హామీ కూడా పూర్తిగా కూటమి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. ప్రజలు ప్రస్తుతం ఆయన పాలనని గుర్తు చేసుకుంటున్నారని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పాలకులకు పేద ప్రజలపై దయవుంచి వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహామూర్తి తెలిపారు.

# ఆర్డిటి సంస్థకు ఎఫ్ఆర్ సిఏ వెంటనే రెన్యువల్ చేయాలి

### – జిల్లా కలెక్టర్ కు బీసీఆర్ దాస్ విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో పేద ప్రజలకు హితోదికంగా సేవలందించిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ ఆర్ సి ఏ రెన్యువల్ వెంటనే చేసేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీ ఆర్ దాస్ సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతమని గుర్తించి జిల్లాలో 1969 లో ఆర్ డి.టి అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎస్సీ, ఎస్టీలకు విద్యా, వైద్య, గృహ, నిర్మాణాల రంగంలో ఒక సందర్భంలో ప్రభుత్వానికి సమాంతరంగా అభివృద్ధి నిర్వహించి జిల్లాలో దళితుల గుండెల్లో చిరస్థాయిగా స్థానమేర్పరుచుకొని అమరుడైన వ్యక్తి ఫాదర్ అని కొనియాడారు. ఫాదర్ చూపించిన బాటలోనే ఆయన కుటుంబం నిరంతరం కృషి చేస్తుందని, ఆ సంస్థ సేవలు యధా విధిగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కుందుర్పి ఓబయ్య , సి.ఎం నరసింహులు, ఎన్ ఎన్ కుంట సూరి, జేసీ శేఖర్, దొడ్డప్ప, సప్లయర్స్ శివ, ఓబులమ్మ పాల్గొన్నారు.





## ఘనంగా బంగారు చంద్ర జన్మదిన వేడుకలు

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం సీనియర్ నాయకుడు మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు బంగారుచంద్ర గారి జన్మదిన సందర్భంగా సోమవారం మండలపరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 మంది అభిమానులు రక్తదానం చేశారు. అదేవిధంగా 5వ అంగన వాడీ కేంద్రంలో ఫ్యాను వితరణ హిందూపురం శ్రీ సద్గురు యోగి నారాయణ సేవా సమితి లో 590 మందికి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదర్స్ రమేష్ రెడ్డి పార్థ పరిగి మండలం సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

**- ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిసెట్టిపల్లి వినోద్ కుమార్ పిలుపు**



మడకశిర, మేజర్ న్యూస్: మే డే సందర్భంగా వచ్చే మే నెల ఒకటవ తేదీన అన్నిచోట్ల జెండా ఆవిష్కరణలు చేపడుతున్నట్లు ఏ ఐ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కానీ శెట్టిపల్లి వినోద్ కుమార్ సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి పవిత్ర ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఏఐటీయూసి జిల్లా నాయకుడు రమేష్, మాట్లాడుతూ, మే ఒకటో తేదీ అన్నిచోట్ల జెండా ఆవిష్కరణలు మే డే సందర్భంగా ఒకటో తేదీ చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు నాయకులు, కార్యకర్తలు పెద్దద ఎత్తునన పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్లో 18 గంటల పని విధానాన్ని కి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొన్న కార్మికుల మరియు కార్మిక నాయకుల పై ఆనాటి యాజమాన్యాలు జరిపిన కాల్పులలో మరణించిన కార్మిక నాయకులు రక్తంతో తడిచిన జెండానే ఈ ఎర్ర జెండా అని అందుకే ప్రపంచవ్యాప్తంగా మే ఒకటవ తేదీ మేడే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకుడు సిద్దగిరి సురేష్, నాగరత్నమ్మ, లక్ష్మమ్మ , అనసూయమ్మ, ముత్యాలమ్మ, అక్కమ్మ, గంగమ్మ, రత్నమ్మ, కమలమ్మ,తదితరులు పాల్గొన్నారు

## నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర డైరెక్టర్

శింగనమల,మేజర్ న్యూస్ :శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్ ఆదినారాయణ దర్శించుకున్నారు.అనంతరం కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ ఉద్యోగులకు 20 వేల నుంచి 25 వేల రూపాయలు జీతం పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయడం సంతోషకరమని తెలియజేశారు.నాయి బ్రాహ్మణుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కసాపురం దేవస్థానం కళ్యాణ కట్ట ఉద్యోగులు,పలువురు నాయిబ్రాహ్మణులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్‌లో సిపిఐ నాయకులు వినతి

నంబుల పూలకుంట మేజర్ న్యూస్ : గ్యాస్ ధరలు,విద్యుత్ చార్జీలు తగ్గించాలని సోమవారం తహసీ ల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక లో సిపిఐ మండల కార్యదర్శి రమణ, జిల్లా రైతు సంఘం నాయకులు సూర్య నారాయణరెడ్డి లు సీఎస్ డిప్యూటీ తహసీల్దార్ వాణి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి రాష్ట్ర ప్రజలకు వంట గ్యాస్ ధరలు,విద్యుత్ చార్జీలు పెంచబోమ ని,వీలైతే తగ్గిస్తామని హామీలిచ్చి అధికా రాన్ని చేపట్టిందని , కానీ ఇప్పుడు ఒక్కొక్కటిగా ధరలు పెంచుకుంటూ పోతూ సామాన్యుడి నడ్డి విరిచేస్తున్న దని తెలిపారు. అంతే కాకుండా నిత్యావసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయని, ఒక వైపు పంట పండించినరైతులు గిట్టుబాటు ధర లేక నష్టపోతుంటే, మరో వైపు దళారీలు రైతుల నుండి కొన్న ధాన్యాలకు అమాం తం ధరలు పెంచి పేదల నడ్డి విరు స్తున్నారన్నారు.ధరల పెంపుతో కూలి చేసుకునే వారికి భారమైపేదవాడి నోట్లో మూడుపూటలా భోజనం వెళ్లడం కరువైపో తున్నదని తెలిపారు. అధికారం చేపట్టిన వ్వటి నుంచి కూటమి ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు



చేయడం లేదని, మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని చెబుతు న్నారే కానీ అమలుకు నోచుకోవడం లేదని తెలి పారు. రైతులకు సున్నావడ్డీతో రుణాలు మంజూరు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి రుణాలు మంజూరుచేయాలన్నారు. పెంచిన ధరలు తగ్గించి పేద ప్రజలకు భారం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రజల పక్షాన సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నామని, ధరలు తగ్గించకపోతే ధర్నాలు,రాస్తారోకోలు చేసి పోరాటా లు ఉధృతం చేస్తామని తెలిపారు.

# ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఏను పునరుద్ధరించాలి

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధికి విశిష్ట కృషిచేసిన ఆర్డీటీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లంబాడి హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కార్యదర్శి రంగనాథ్ నాయక్ తెలిపారు. సోమవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు ఆయన ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఆర్డిటి సంస్థ యొక్క ఏసిఆర్ఏ ను పునరుద్ధరించాలని కలెక్టర్ చేతన్ కోరారు. దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి, విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో అపూర్వమైన సేవలు అందించిన ఆర్డిటి సంస్థపై విదేశీ విరాళాల చట్టం (ఎఫ్‌సిఆర్ఏ) పునరుద్ధరించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఇదే కాకుండా ఆర్డిటి సంస్థ అనేది మారుమూల గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటునందించిందన్నారు. నిరుపేద ప్రజలకు అత్యధికమైన వైద్యాన్ని చేరువ చేసిందన్నారు. ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి ఎంతో సహాయం చేసిందన్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు రైతులు, మహిళలు, యువత, చిన్నారులు ప్రతి ఒక్కరూ ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ధి పొందిన వారే అని తెలిపారు.




ముఖ్యంగా గిరిజనులు, అణగారిన వర్గాలకు ఈ సంస్థ ఎంతో సహాయం చేసిందని గుర్తు చేశారు. కాబట్టి పేదల జీవనోపాధిని నిలబెట్టిన ఆర్డిటిని రక్షించాల్సిన బాధ్యత మనందరిదీ అని తెలిపారు. ఆర్డిటి సంస్థ పై ఎలాంటి దుష్ప్రచారాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధి బృందం ద్వారా వినతి పంపించాలని లంబాడి హక్కుల సమితి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల నాయకులు రమణ నాయక్, గోనే నాయక్ పాల్గొన్నారు.

# పట్రాకుల విద్యార్థుల అభినందన కార్యక్రమం

**- 10 లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సహాలు - పట్ర సామాజిక వర్గం నాయకులు**

పెద్దవడుగురు మేజర్ న్యూస్ : మేము గత మూడు సంవత్సరములుగా అనంతపురం జిల్లాలో గల పట్రా కుల విద్యార్థులు ఎవరైనా పదవ తరగతి పరీక్షలు నందు ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి తగిన రీతిలో సన్మానం చేసి, వారిని అభినందించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది పెద్దవడుగూరు కు చెందిన రిటైర్డ్ వసతి గృహ సంక్షేమ అధికారి టి. బసవరాజు జరుపుతున్నారు ఈ ఏడాది కూడా మేము మే నెల నందు రెండు కార్యక్రమములు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగినదనీ.వారి తెలిపారు. అనంతపురం జిల్లాలో వున్న ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీపాఠశాలలు మరియు సెంట్రల్ స్కూల్స్ నందు చదువుతూ ఈ సంవత్సరము అనగా (2024-2025) నకు పదవ తరగతి పరీక్షలు నందు అత్యధిక మార్కులు అనగా 500 పైబడి మార్కులు సాధించిన వారిని గుర్తించి వారికి తగిన రీతిలో ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి వారిని సన్మానించి, వారిని ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తూ అభినందించడం జరుగుతుందన్నారు. కాగా పట్రా కులస్తులు, విద్యార్థులు కోరిక మేరకు రాష్ట్రస్థాయిలో కూడ ఒక కార్యక్రమము ఏర్పాటు చేయాలన్న సూచన చేయడము జరిగినది. వారి సూచన మేరకు మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నందు వున్న ప్రభుత్వ



పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీపాఠశాలలు మరియు సెంట్రల్ స్కూల్స్ నందు చదువుతూ ఈ సంవత్సరము పదవ తరగతి పరీక్షలు నందు ఎవరైనా 95% పైబడి మార్కులు సాధించిన వారిలో అత్యధిక మార్కులు సాధించిన ఒక విద్యార్థినీ ఎన్నిక చేసి వారికి తగిన రీతిలో నగదు ప్రోత్సాహక బహుమతిగా రూ.10 వేలు ఇచ్చి వారిని సన్మానించి అభినందించడం జరుగుతుం దని పెద్దవడుగురుకు చెందిన రిటైర్డ్ వసతిగృహ సంక్షేమాధికారి టి.బసవరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు మించిన సంపద లేదు , కేవలము పేద విద్యార్థులను ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తూ చేస్తున్న కార్యక్రమం మాత్రమే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమము నకు కుల పెద్దలు , మేధావులు, విద్యావంతులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు. అర్హులైన విద్యార్థుల మార్కులు జాబితా ను మాకు వాట్సాప్ ద్వార ఫోన్ నెంబర్ 9949266160 కు పంపాలని ఆయన కోరారు.

## విద్యార్థినికి ఘన సన్మానం..

లేపాక్షి, మేజర్ న్యూస్: ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షల లో 591 మార్కులు తో జిల్లా టాపర్ గా నిలిచిన విద్యార్థిని రక్షిత కు సోమవారం మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, స్థానిక పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సిరివరం గ్రామానికి చెందిన సి ఆనంద్ కుమార్తె రక్షిత సిరివ రం ఉన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తూ చదువు పైన ప్రత్యేక శ్రద్ధ ఉంచి తన గురువులు బోధించిన విద్యను



ఎంతో చక్కగా నేర్చుకొని అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా టాపరుగ నిలిచినందుకుపై అధికారులు అంతా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో బాగా చదివి మంచి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అధికారులు సూచనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అధికారులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా ఆర్డీటీని కాపాడుకుందాం

## - కేంద్రప్రభుత్వ చర్యలతో ఆర్డీటీ మనుగడకు ప్రమాదం
## - తక్షణమే కేంద్రం ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలి
## - అఖిలపక్షాల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు స్వచ్ఛందంగా సేవలందించిన ఆర్డీటీని నేడు ప్రమాదంలో పడిందని సంస్థను కాపాడుకునే భాధ్యత జిల్లా ప్రజానీకానిదే అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు ఆర్డీటీని కాపాడుకోవడం మనందరి భాధ్యత అనే అంశంపై అఖిలపక్ష పార్టీలను కలుపుకొని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, తెలుగుదేశం పార్టీ అనంతపురం, హిందూపురం ఎంపీలు అంబిక లక్ష్మీనారాయణ, బి కె పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి చిరుతల మల్లికార్జున, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాటమయ్య, వ్యవసాయక కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఎం జిల్లా అధ్యక్షులు నల్లప్ప, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ...ఆర్డీటీకి ఒక మతం, ఒక ప్రాంతం అనేది లేకుండా సేవాలాందించారన్నారు. కరువు పీడిత ప్రాంత పేదల ప్రజల అభ్యున్నతి కోసం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. దశాబ్దాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డీటీ నేడు ప్రమాదంలో పడిందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్‌ను పునరుద్దరించకపోవడంతో ఆర్డీటీపై ఆధారపడిన ఎంతో మంది జీవితాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశ




ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకొని ఆర్డీటీ సేవలు పునరుద్ధించేలా చూడాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం ప్రజలకు విద్య, వైద్యం తదితర రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అలాంటి సంస్థ నేడు కేంద్ర ప్రభుత్వ చర్యలతో ప్రమాదంలో పడిందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో సంస్థ మనుగడ కొనసాగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసి జిల్లా ప్రజానీకాన్ని, విద్యార్థులను కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఇందుకు ప్రతి రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మానస దృక్పథం కలిగిన సేవమూర్తులు కలిసి ఆర్డీటి మనగడ కొనసాగేలా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ... 2009లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కన్నుమూశాక ఎంతోమంది పేద ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారన్నారు.. ఆర్డీటీ సంస్థ విద్య, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, సమాజ ఆరోగ్య అభివృద్ధి కోసం క్రీడలను ద్వారా మహిళలను విద్యార్థులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి రమేష్, సింగనమల నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో మే 4న మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) ఆధ్వర్యంలో మే 4న నగరంలోని మాసినేని గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరగనున్న " మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ "నిర్వహిస్తున్నట్లు ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో అభినందన సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బందారు శంకర్ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు , శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి , నంది కొట్కూర్ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తొలిసారిగా ఎమ్మెల్యేలు అయిన సందర్భంగా వారిని అభినందిస్తూ సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాదిగలకిచ్చిన హామీ నెరవేర్చడంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ అమలుకోసం ఆర్డినెన్స్ జారీ చేసినందుకు సీఎంకు, ఎన్డిఏ కూటమి పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిశంకర్, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. అశోక్ కుమార్, జిల్లా కోశాధికారి దేవర పులన్న, జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, రాప్తాడు కన్వీనర్ ఏ.కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో రద్దీతో కిటకిటలాడిన నీలకంఠాపురం దేవస్థానములు

### - దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి కృతజ్ఞతలు



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి స్వగ్రామమైన నీలకంఠాపురం దేవస్థానములు సోమవారం భక్తులతో కిటకిటలాడటం విశేషం.ప్రస్తుతం పాఠశాలలకు,కళాశాలలకు వేసవి సెలవులు కారణంగా నీలకంఠాపురం క్షేత్రానికి భక్తులు రోజు వారీగా భారీగానే తరలిరావడం విశేషం.సోమవారం స్వామి వార్లకు వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణచేసి, నైవేద్యం సమర్పించి,మహామంగళ హారతి,తీర్థ ప్రసాదం గావించారు.దేవస్థానములు కమిటీ చైర్మన్,మాజీ మంత్రి రఘువీరారెడ్డి నివాసంనకు కూడా భక్తుల తాకిడి జోరందుకుంది.ఈ సందర్భంగా భక్తులు,యాత్రికులు పెద్దాయనను మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలియజేశారు. తనను కలసిన భక్తులకు, యాత్రికులకు రఘువీరారెడ్డి కుటుంబ సభ్యులు చల్లని మజ్జిగలు అందించారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులేకాక కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లా కు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధికసంఖ్యలో భక్తులు,యాత్రికులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం- బళ్లారి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రాచానుపల్లి గ్రామంలో ఇళ్ళు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలని సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు రాచానుపల్లి కి చెందిన ఎడపల్లి మంజు వినతి పత్రం అందజేశారు. రోడ్డు విస్తరణ పనులు ముగిసి దాదాపు ఏడు సంవత్సరాలు కావస్తున్న బాధితులకు నష్టపరిహారం ఇవ్వలేదని, వెంటనే పరిహారం మంజూరు చేయాలని కలెక్టర్ ని కోరారు. రాచానుపల్లి నుండి కొడిమి దర్గా కొట్టాలు, జర్నలిస్ట్ కాలనీ, ఆటోనగర్, జ్యోతి బసు కాలనీ, ప్రజా చైతన్య కాలనీలకు వెళ్లే దారి మధ్యలో తడకలేరు వంక పై ప్రజల్లో ప్రయాణించాల్సి ఉంటుందని... వర్షాకాలంలో నీరు ప్రవాహం ఎక్కువగా ఉండడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతాయని..... వెంటనే స్పందించి అక్కడ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ ని కోరారు.

## చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి నాయకులు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ గా ఎన్నిక చేయబడినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కట్టప్ప గారి రామలింగారెడ్డి కృతజ్ఞతలు తెలిపినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. నా మిత్రుడు ముంటి మడుగు కేశవరెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని రామలింగారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి పోషణ పక్వాడ విజయవంతం

### - పిల్లలు తల్లులలో పోషకాహార అవగాహన పెంపు

తాడిమర్రి , మేజర్ న్యూస్ : మండలం లోని నార్పింపల్లిలో అంగన్వాడి కేంద్రాలలో సోమవారం నాడు సిడిపిఓ సరస్వతి , ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితమ్మ నిర్వహించిన పోషణ పక్వాడ విజయవంతంగా ముగిసింది. ఈ జరిగిన కార్యక్రమం పిల్లలు, తల్లులు మరియు సంరక్షకులలో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా వివరి చారు . ఈ సందర్భంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల కోసం పోషకాహార ప్రాముఖ్యతను తెలిపే ఆటలు పాటలు ఏర్పాటు చేశారు. తల్లులకు ఆరోగ్యకరమైన వంటకాలు, బాలింతల ఆహారం పిల్లల సంరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ విజయవంతమైన పోషణ పక్వాడకు సహకరించిన గ్రామ పంచాయతీ, ఆరోగ్య శాఖ అధికారులు మరియు ప్రజలందరికీ అంగన్వాడి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు.



## నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డు అందుకోవడంపై లేపాక్షిలో ఘనంగా సంబరాలు



లేపాక్షి ,మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా ఘనంగా సంబరాలు నిర్వహించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ నాయకుడు తన సినీ నటన జీవితంలో నటనతో తెలుగు ప్రేక్షకులనే కాకుండా ప్రపంచంలో ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రేక్షకులను మెప్పించి వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని ఎంతోమంది అభిమానులను సంపాదించిన నందమూరి బాలకృష్ణ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు అందుకున్న సంతోషదాయకం గా ఉంది.. టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు వెచ్చం సుబ్రహ్మణ్యం, సీటీ ఆంజనేయులు, అన్నప్ప, గోవిందప్ప, డిష్ మంజు, హోటల్ బసవ, శ్రీనివాసులు, గంగిరెడ్డి, నారాయ ణస్వామి, నరసప్ప, అనిల్ కుమార్, ఆదినారాయణ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లెదర్ ఫ్యాక్టరీని పున: ప్రారంభించాలని వినతి

శింగనమల,మేజర్ న్యూస్:లెదర్ ఫ్యాక్టరీని పున: ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అం దించిన భారతీయ భీమ్ సేన శింగన మల మండలం రాచేపల్లి గ్రామం వద్ద దాదాపు 45 ఎకరాలలో 2002లో లెదర్ ఫ్యాక్టరీని అప్పటి ప్రభుత్వం ప్రారంభించిందని అనతి కాలంలోనే లెదర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం మూత వేయడం జరిగిందని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు భారతీయ భీమ్ సేన వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు వినతిపత్రం అందించారు. జిల్లా రెవెన్యూ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వారు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెదర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిబిఎస్ నాయకులు కనంపల్లి ఓబులపతి,రమేష్,అరవింద్ పాల్గొన్నారు.

